# సినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం, జూలై 14, 2025 | సంపుటి - 20 | సంచిక 183 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు
# కన్నుమూత



హైదరాబాద్ : ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు కన్నుమూశారు. 83 ఏండ్ల వయస్సున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన కోటా 750s పైగా చిత్రాల్లో నటించారు. తన 4 దశాబ్దాల సినీ ప్రయాణంలో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, కమెడియన్‌గా ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. 2లో

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్
# కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు.**

హైదరాబాద్ : పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు. తరతరాల పాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి పనితనమని తెలిపారు కేటీఆర్. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. అలాంటి నాయకుడు కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను తెలంగాణ 2లో

# మహిళలు రాజకీయాల్లో మాట్లాడకూడదా?

### శాసనమండలి చైర్మన్ గుత్తాకు ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు..



**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఫిర్యాదు చేశారు. మండలి చైర్మన్ ఇంటికెళ్లి మరీ ఎమ్మెల్సీ ఫిర్యాదు చేశారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుగోబోమని తీన్మార్ మల్లన్నను ఈ సందర్భంగా కవిత హెచ్చరించారు. మహిళలు రాజకీయాల్లో మాట్లాడకూడదా? అంటూ ప్రశ్నించారు. ప్రజలపై కాల్పులు జరిపేంత క్రూరత్వం ఏంటి? అని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు.**

హైదరాబాద్: ఆడబిడ్డను ఇష్టమొచ్చినట్లు మాట్లాడి.. మాండలికం అంటే ఎట్లా? అని కవిత ప్రశ్నించారు. ఆడబిడ్డలను గౌరవించడం నేర్చుకోండన్న కవిత.. తీన్మార్ మల్లన్న తనపై దారుణంగా మాట్లాడారని చెప్పుకొచ్చారు. వెంటనే అతన్ని అరెస్ట్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి విచక్షణతో మాట్లాడాలని తీన్మార్ మల్లన్నకు కవిత సలహా ఇచ్చారు.మల్లన్నకు కవిత వార్నింగ్... బీసీ అయినంత మాత్రాన.. మల్లన్న ఏది పడితే అది మాట్లాడితే కుదరదని కవిత అన్నారు. 'నన్ను బయట తిరగనివ్వను అనటానికి మల్లన్న ఎవరు?. ఈరోజు ఏం జరిగిందో చూశారు కదా.. పరుష పదజాలాన్ని తెలంగాణ ప్రజలు క్షమించరు. వెంటనే తీర్మార్ మల్లన్నను అరెస్ట్ చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి ఇంటి బిడ్డలకు ఒక న్యాయం. ఇతరులకు మరొక న్యాయమా? మల్లన్నను అరెస్ట్ చేయకుంటే.. మల్లన్న వెనుక ముఖ్యమంత్రి ఉన్నారుకోవాల్సి ఉంటుంది.

మిగతా 2లో


# తెలంగాణలో కవితను తిరగనీయం

### కవితపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫైర్



హైదరాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తెలంగాణలో తిరగనీయమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. మొన్న మహా టీవీ, నేడు క్యూ న్యూస్ కార్యాలయాలపై దాడి జరిగిందని.. రేపు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపైనా దాడి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. తమపై దాడులు చేయొచ్చు కానీ.. తమ ఆత్మాభిమానాన్ని చంపలేరన్నారు తీన్మార్ మల్లన్న. ఇది తనపై జరిగిన దాడి కాదని.. యావత్తు బీసీలపై జరిగిన దాడి అని ఈ సందర్భంగా మల్లన్న అభివర్ణించారు. తాను మాట్లాడిన భాష.. తెలంగాణ మాండలికంలోనే ఉందన్నారు తీన్మార్ మల్లన్న. తాను ఎక్కడా అగౌరవంగా మాట్లాడలేదన్నారు. 40 మంది ఒకేసారి తన కార్యాలయంపై దాడి చేశారని వివరించారు. తనకు, తన సిబ్బందికి రెగ్యులర్‌గా క్యూ న్యూస్‌కు వచ్చే వాళ్లకు గాయాలయ్యాయన్నారు. ఈ దాడిపై ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, ఉన్నతాధికారులు.. తనకు ఫోన్ చేసి వివరాలు అడిగారని చెప్పారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలు తన కార్యాలయంపై దాడి చేశారంటూ మల్లన్న మండిపడ్డారు. ఎమ్మెల్సీ కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి తెగబడిందన్నారు. ఇలాంటి చర్యల వల్ల బీసీ ఉద్యమం ఆగిపోతుందనుకుంటే.. అది భ్రమేనని పేర్కొన్నారు. కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందన్నారు.

మిగతా 2లో



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి..

### జాగృతి కార్యకర్తకి గాయాలు

హైదరాబాద్ .: మేడిపల్లిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి సంబంధించిన క్యూ న్యూస్ కార్యాలయంపై మరోసారి దాడి జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి చేశారు. దాడి సమయంలో కార్యాలయంలోనే తీన్మార్ మల్లన్న ఉన్నాడు. కవిత బీసీ ఉద్యమాన్ని తీన్మార్ మల్లన్న తప్పుబట్టారు. మల్లన్న కార్యాలయంలో ఉన్న ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. జాగృతి సభ్యులు బయటకి వెళ్లకపోతే కాల్పులు జరుపుతామని 2లో



# బోనమెత్తిన లష్కర్

### తొలి బోనం సమర్పించిన మంత్రి ప్రభాకర్ దంపతులు

సికింద్రాబాద్ : ఉజ్జయిని మహంకాళి అమ్మవారి(లష్కర్) బోనాలు ఆదివారంన ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఆలయాన్ని అధికారులు సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారి కీర్తనలతో గుడి పరిసరాలు హోరెత్తుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం తరఫున అమ్మవారికి మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు తొలి బోనం సమర్పించారు. అనంతరం మంత్రి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉజ్జయినికి బోనాలు సమర్పించడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తుల సౌకర్యార్థం ఆరు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అలాగే బోనాలు సమర్పించడానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా రెండు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. శివసత్తులకు ప్రత్యేకంగా మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు ఆర్పీరోడ్, షో రూం నుంచి ప్రవేశం కల్పించారు. దేవాలయానికి భక్తులు వెళ్లేందుకు వివిధ మార్గాల్లో పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేశారు. జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశారు. 2లో

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి



ఉజ్జయిని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సంతోషంగా జీవించాలని కోరుకున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదయం 11 గంటల ప్రాంతంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రం తరఫున పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. 2లో

# నేడు తుంగతుర్తిలో
## కొత్త రేషన్ కార్డుల పంపిణీ..

### 3,58,187 కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్న సీఎం రేవంత్



హైదరాబాద్ : పేదలకు ఆహార భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులను నిరంతరం అందించే ప్రక్రియ ద్వారా ఎప్పటికప్పుడు కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో జరిగే సభా కార్యక్రమంలో 2లో



# రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యులు..

### నామినేట్ చేసిన రాష్ట్రపతి ముర్ము
### శుభాకాంక్షలు తెలిపిన నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ : రాజ్యసభకు నలుగురిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేశారు. ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికం, మాజీ దౌత్యవేత హర్షవర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారిణి డాక్టర్ మీనాక్షి జైన్‌తో పాటు కేరళకు చెందిన సామాజికవేత్త, ఉపాధ్యాయుడు సదానంద్ మాస్టర్‌ను రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నలుగురు వివిధ రంగాల్లో విశేష సేవలను గుర్తించి పెద్దలకు సభకు నామినేట్ చేశారు. రాష్ట్రపతి రాజ్యసభకు 12 మంది సభ్యులను నామినేట్ చేసే అధికారం ఉంటుంది. కళలు, సాహిత్యం, సామాజిక సేవ తదితర రంగాల్లో అందించిన సేవలను గుర్తించి నామినేట్ చేస్తుంటారు. న్యాయ రంగంలో ఉజ్వల్ నికం సేవలు.. ఉజ్వల్ నికం దేశంలో ప్రముఖ న్యాయవాదుల్లో ఆయన ఒకరు. ఆయన కీలకమైన కేసులను వాదించారు. 2లో



## మీ పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలి..?

### డీఎంకే సర్కారుపై నటుడు విజయ్ ఫైర్

తమిళనాడు రాష్ట్రంలో అజిత్ కుమార్ అనే సెక్యూరిటీ గార్డు కస్టోడియల్ డెత్ సంచలనం రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ ఆదివారం చెన్నైలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో 'తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

మిగతా 2లో

# బోనమెత్తిన లష్కర్

ఉజ్జయిని మహంకాళి బోనాలకు పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు. సుమారు 2500 మంది పోలీసులు బందోబస్తు చేస్తున్నారు. లా అండ్ ఆర్డర్, షీ టీమ్స్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. ప్రత్యేకంగా 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఇవాళ (ఆదివారం, జులై 13)న దర్శించుకోనున్నారు. సీఎం రానున్న దృష్ట్యా ఆలయం వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఆలయానికి మంత్రులతోపాటు పలువురు వీఐపీలు కూడా రానున్నారు.

## ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు కన్నుమూత

తొమ్మిది నది పురస్కారాలు అందుకున్న ఆయనను 2015లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కోటా ప్రసాద్ ఉన్నారు. 2010 జూన్ 21న రోడ్డుప్రమాదంలో ప్రసాద్ మృతిచెందారు. కోటా మృతి పట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. 1942 జులై 10న కృష్ణాజిల్లా కంకిపాడులో కోటా శ్రీనివాసరావు జన్మించారు. బాల్యం నుంచి నాటకాలంటే చాలా ఆసక్తి కనబడిరిచేవారు. 1978లో 'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి అరంగ్రేటం చేశారు. కోట శ్రీనివాసరావుకు దర్శక నిర్మాత క్రాంతికుమార్ తొలి అవకాశం ఇచ్చారు. తన నటన, డైలాగ్ డెలివరీతో విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా, హాస్యం, విలనిజం, సెంటిమెంట్, పౌరాణికం%ౌ% ఇలా ఏ తరహా పాత్రనైనా తనదైన శైలిలో పండించారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్‌బ్యాంకులో పనిచేశారు. సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. 1990లలో బీజేపీలో చేరిన ఆయన 1999–2004 వరకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేశారు. వృద్ధాప్య సమస్యల కారణంగా ఇటీవల కాలంలో సినిమాలకు దూరంగా ఉంటున్నారు. 2023లో వచ్చిన 'సువర్ణ సుందరి' ఆయన చివరి చిత్రం. ప్రతిఘటన, గాయం, తీర్పు, లిటిల్ సోల్జర్స్, గణేష్, చిన్నా, ఆ నలుగురు, పెళ్లైన కొత్తలో చిత్రాలకు గాను నంది అవార్డులు అందుకున్నారు. కోటను ఓవర్‌నైట్‌లో స్టార్‌ను చేసిన సినిమా ఏదంటే.. కెరీర్ మొదట్లో స్టేజీపై నాటకాలు ప్రదర్శించే ఈయన.. అంచలంచెలుగా ఎదుగుతూ తెలుగు సినిమా విలనిజానికి కొత్త భాష్యాన్ని నేర్పాడు. అయితే ప్రారంభంలో సినిమాల అవకాశాల కోసం అందరిలాగే కోట శ్రీనివాసారావు కూడా కష్టపడేవాడు. ప్రాణం ఖరీదు, కుక్క అనే సినిమాల్లో చిన్ని చిన్న వేషాలతో కెరీర్ మొదలుపెట్టి, వందేమాతరం సినిమాలో మంచి పాత్రను సంపాందించాడు. అయితే ఇవన్నీ కాకుండా తను సినీ పరిశ్రమలో పాతుకపోవడానికి కారణమైన సినిమా గురించి కోట ఓ సందర్భంలో చెప్పారు. నా కెరీర్‌కు కీలకమైన సినిమా ప్రతిఘటన. ఇది నా కెరీర్‌ను స్టాండ్ చేసుకోవడానికి ఉపయోగపడింది. వందేమాతరం సినిమా చేస్తున్నప్పుడు టి.కృష్ణ నాకు ఈ సినిమా గురించి చెప్పాడు. అయితే మొదట కథ చెప్పినప్పుడు నా పాత్ర ఇందులో కూడా చిన్నదే. పార్టీ అధ్యక్షుడుగా ఒకే సన్నివేశం రాశారు నా కోసం. సోదరి సోదరిమణులారా అని ప్రసగించాల్సిన సీన్ అది. ఇక ఆ డైలాగ్‌ను నా శైలిలో తెలంగాణ యాసలో చెప్పేసరికి టి.కృష్ణ అది బాగా నచ్చింది. అప్పుడు అక్కడ వున్న రచయిత పీఎల్ నారాయణకు చెప్పి నా మీద అదే శైలిలో మరో నాలుగైదు సీన్లు రాయమని చెప్పారు టి.కృష్ణ. రాత్రంతా కూర్చుని నా కోసం ఎనిమిది సన్నివేశాలు ప్రీపేర్ చేశారు. షూటింగ్ పూర్తయింది.. సినిమా విడుదలైంది. ఇక ఈ సినిమా తెచ్చిన పేరు గురించి అందిరికి తెలిసిందే. ఓవర్‌నైట్‌లో ప్రతిఘటన సినిమా నన్ను స్టార్‌ను చేసింది. ఆ తరువాత వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు' అని చెప్పుకొచ్చారు.

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం

ఈరోజు సాధించిందని ఉద్ఘాటించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు మరో జీవన సాక్ష్యమని నొక్కిచెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేయడంతో.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి, వ్యవసాయ భూమికి సాగునీరు అందుతోందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలోని మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్. దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ వన్‌లో 72 గంటల కోడ్ ని విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పుకొచ్చారు. తమ నాయకుడు కేసీఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు.

## మహిళలు రాజకీయాల్లో మాట్లాడకూడదా?



మల్లన్నపై జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేస్తాం. శాసనమండలి ఛైర్మన్ తన విచక్షణ ఉపయోగించి మల్లన్నను ఎమ్మెల్సీగా డిస్ క్వాలిఫై చేయాలి. ఆడబిడ్డలు అనుకుంటే మల్లన్న ఇంట్లో నుంచి బయటకురారు. ఆవేశం వచ్చి జాగృతి కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపారు. అంతమాత్రాన కాల్పులు జరుపుతారా?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రాజకీయాలంటే.. మేకప్ వేసుకుని చేసే డ్రామా కాదని మల్లన్న గుర్తుంచుకోవాలని కవిత ఆక్షేపించారు. 'నేను బీసీ ఉద్యమం చేస్తుంటే మల్లన్న తట్టుకోలేకపోతున్నారా? ఏదైనా ఉంటే.. ఇష్యూ మీద మాట్లాడాలి. ఆడబిడ్డలు రాజకీయాల్లోకి రావొద్దా?. నేను ఏనాడు మల్లన్నను ఒక్క మాట కూడా అనలేదు. నన్ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? బీసీల కోసం ఆయన మాదిరే నేను పోరాటం చేస్తున్నా. ఘటనపై విచారణ జరపాలని డీజీపీని డిమాండ్ చేస్తున్నా' అని కవిత స్పష్టం చేశారు.

## నేడు తుంగతుర్తిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ..

పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి 3,58,187 కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దీంతో అదనంగా 15,53,074 మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూరనున్నది. మొదటి దశలో సిఎం రేవంత్ రెడ్డి 2,03,156 కొత్త కార్డులు మంజూరు కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లాలో ప్రారంభించిన విషయం తెలిసిందే. తుంగతుర్తి సభలో కొత్త రేషన్ కార్డుల జారీతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 89,95,282 నుంచి 95,56,625 కు చేరుకుంటుంది. లబ్ధిదారుల సంఖ్య 2,81,47,565 మంది నుంచి 3,09,30,911 మంది వరకు పెరుగుతుంది.

## కేసీఆర్ ముందుచూపుతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలం: హరీష్‌రావు

కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలంగా చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏమిటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని అన్నారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని ఉద్ఘాటించారు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని రేవంత్ ప్రభుత్వం ఆదుకోవాలని హరీష్‌రావు కోరారు.

## మీ పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలి..?

రాష్ట్రం నుంచి తమకు కావాల్సింది సారీ కాదని, న్యాయమని అన్నారు. నిరసన కార్యక్రమంలో నటుడు విజయ్ నల్ల చొక్కా ధరించారు. చేతిలో 'సారీ కాదు, మాకు న్యాయం కావాలి' అని రాసిపెట్టి ఉన్న ప్లకార్డును పట్టుకున్నారు. అనంతరం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టీవీకే శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి ఎక్కువగా సారీ అనే సమాధానమే వినిపిస్తోందని విమర్శించారు. అన్నా యునివర్సిటీ కేసు నుంచి అజిత్ కుమార్ కేసు వరకు డీఎంకే పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలని ప్రశ్నించారు. కోర్టులే జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయని, అలాంటప్పుడు ప్రభుత్వంతో పనేముంది, ముఖ్యమంత్రితో అవసరం ఏముందని విజయ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతుడు అజిత్ కుమార్ పేద కుటుంబం నుంచి వచ్చిన యువకుడని, ఈ ఘటన అనంతరం సీఎం సారీ చెప్పారని అన్నారు. డీఎంకే పాలనలో ఇప్పటివరకు 24 మంది కస్టడీలో మరణించారని, వారందరికి కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అజిత్ కుమార్ కుటుంబానికి ఇచ్చినట్లే ఆ బాధిత కుటుంబాలకు కూడా పరిహారం ఇవ్వాలన్నారు. కాగా శివగంగై జిల్లా తిరుప్పువనం సమీపంలోని మడపురంలో భద్రకాళియమ్మన్ ఆలయానికి ఇటీవల వచ్చిన ఇద్దరు మహిళా భక్తుల నగలు పోయాయి. ఈ కేసులో ఆలయ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న అజిత్‌కుమార్‌తో సహా పలువురిని పోలీసులు విచారించారు. ఈ క్రమంలో అజిత్‌ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిసింది. దాంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ విచారిస్తోంది. అజిత్ ఒంటిపై 44 గాయాలున్నట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. పోలీస్ కస్టడీలో అతడు తీవ్రమైన హింసకు గురైనట్లు వైద్యులు తెలిపారు. గుండె, కాలేయం లాంటి అంతర్గత భాగాల్లో తీవ్ర రక్తస్రావం అయినట్లు వెల్లడించారు.

## తెలంగాణలో కవితను తిరగనీయం

తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు యత్నించారని ఆరోపించారు. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బీసీలు, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు తాము చేసే ప్రయత్నం ఏ మాత్రం తగ్గదని కుండ బద్దలు కొట్టారు. మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తామన్నారు. ఈ తరహా చర్యలకు తాను భయపడనని చెప్పారు. రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత తమదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆగ్రహించారు. తనపై ఎథిక్స్ కమిటీ సిఫార్స్ చేయాలన్న ఎమ్మెల్సీ కవిత.. ఏ ఎథిక్స్‌తో తమ మీద దాడికి పంపారని తీన్మార్ మల్లన్న సూటిగా ప్రశ్నించారు. తనపై ఎక్కడైనా ఫిర్యాదు చేయండంటూ కవితకు సవాల్ విసిరారు. తమపై దాడి చేసి.. శాసన మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేయడం ఏమిటంటూ మల్లన్న ప్రశ్నించారు. శాసన మండలి ఛైర్మన్ దాడి చేయమని ఏమైనా చెప్పారా?. బీసీల మీద దాడి చేయమని ప్రోత్సహించారంటూ ఎమ్మెల్సీ కవితపై నిప్పులు చెరిగారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలంటున్న కవిత.. ఆమెనే తన కార్యాలయంపై దాడి చేయమని చెప్పారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కవిత వెనక్కి తగ్గడం కాదు.. రేపటి నుంచి బీసీల తడాఖా ఏమిటో చూపిస్తామంటూ బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవితకు తీన్మార్ మల్లన్న వార్నింగ్ ఇచ్చారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి..

మల్లన్న గన్‌మెన్ హెచ్చరించాడు. గన్‌మెన్ హెచ్చరించినా కార్యాలయం నుంచి జాగృతి సభ్యులు వెళ్లకపోవడంతో గాల్లోకి 5 రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో జాగృతి సభ్యుడు సాయి అనే యువకుడికి గాయాలయ్యాయి. వెంటనే యువకుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సాయికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. ఆయన చేతి నుంచి బులెట్ వెళ్లినట్లు వైద్యులు గుర్తించారు. అయితే తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఎక్కువగా రక్తం మరకలు కనిపించాయి. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొనడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి జరగడంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. జాగృతి కార్యకర్తలు కఠిన చర్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలియడంతో తీన్మార్ మల్లన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. జర్నలిస్ట్ సంఘాలు, ప్రజా సంఘాలు ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. మీడియా సంస్థలపై దాడులు చేయడం సరికాదని తీన్మార్ మల్లన్న అన్నారు. రాష్ట్రంలో జాగృతి కార్యకర్తలు, బీఆర్ఎస్ నేతలు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యూ న్యూస్‌కి, తనకి భద్రత కల్పించాలని పోలీసులను తీన్మార్ మల్లన్న కోరారు.

## జనాభా పెరుగుదలకు ఏదీ ముకుతాడు?

ప్రపంచ జనాభా 2025లో 8.2 బిలియన్లను దాటడంతో వనరులు, పర్యావరణం, సామాజిక, –ఆర్థిక స్థిరత్వంపై మానవ విస్తరణ ప్రభావం ఇంతకు ముందెన్నడూ లేనంతగా స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రతి సంవత్సరం జులై మాసంలో జరుపుకునే ప్రపంచ జనాభా దినోత్సవం, ఈ సవాళ్లను గుర్తు చేస్తూ, విధాన నిర్ణేతలు, ప్రభుత్వాలు, వ్యక్తులు స్థిరమైన అభివృద్ధి, లింగ సమానత్వం, అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను పొందే దిశగా కృషి చేయాలని కోరుతోంది. ప్రపంచ జనాభా చారిత్రాత్మక గరిష్ట స్థాయికి చేరుకుంది. 2025 నాటికి 8.2 బిలియన్లను అధిగమించింది. ఈ సంఖ్య సుమారు 71 మిలియన్ల మంది వార్షిక పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే 0.89% వృద్ధి రేటును సూచిస్తుంది. గత దశాబ్దాల కంటే ఈ వృద్ధి నెమ్మదిగా ఉన్నప్పటికీ, ప్రపంచం ఇప్పటికీ పట్టణీకరణ, వనరుల వినియోగం, పర్యావరణ ప్రభావం, ఆర్థిక అసమానతలకు (%వషిశీఅశీఎఱఛ అఅవనఖుశ్రీఱ్‌ఎ%) సంబంధించిన సవాళ్లను ఎదుర్కొంటోంది. నానాటికీ పెరుగుతున్న జనాభా, దాని ద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, జనాభా పెరుగుదల సమస్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించేందుకు ఏటా జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహిస్తున్నారు. 1987 జులై 11వ తేదీన ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకున్న (డే ఆఫ్ ఫైవ్ బిలియన్)రోజున పురస్కరించుకొని జనాభా పెరుగుదల గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అలా క్లిష్టమైనటువంటి జనాభా సమస్యలపై దృష్టిని ఆకర్షించడానికి ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని 1989లో ప్రారంభించింది. అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన జనాభా దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతున్నది. జనాభా పెరుగుదల కేవలం సంఖ్యల గురించి కాదు. ఇది మానవహక్కులు, లింగ సమానత్వం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత, వాతావరణ స్థితిస్థాపకత, ప్రపంచ వనరుల బాధ్యతాయుతమైన ఉపయోగం గురించి కూడా. ఆర్థిక వృద్ధిని పర్యావరణ పరిరక్షణ, మానవ శ్రేయస్సుతో సమతుల్యం చేసే వినూత్న పరిష్కారాలను కనుగొనడానికి ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, మేధావులు, పరిశోధకులు, సంఘాలు కలిసి పనిచేయాలి. అంతేకాకుండా జనాభా ధోరణులను స్థిరీకరించడంలో మహిళా సాధికారత, పునరుత్పత్తి హక్కులు కీలకపాత్ర పోషిస్తాయి. అధిక సాంద్రత కలిగిన జనాభాను నిర్వహించడానికి సాంకేతిక పురోగతి, స్మార్ట్ అర్బన్ ప్లానింగ్ కూడా చాలా అవసరం. లేకపోతే అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇప్పటికే జనాభాకు సరిపడా ఆహారం దొరకక ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. దీన్ని అందరూ కూడా దృష్టిలో ఉంచుకోవాలి. వచ్చే ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని పిల్లల్ని కనాలి, వారికి మంచి విద్యను అందించడమే కాకుండా, పౌష్టిక విలువలు ఉన్నటువంటి ఆహారాన్ని కూడా అందించాలి. 2025 ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్‌ను చూసినట్లయితే భవిష్యత్తు కోసం ఒక దార్శనిక దృష్టి అనే నినాదంతో ప్రతి వ్యక్తికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండి, వారి హక్కులు గౌరవించబడి, స్థిరమైన అభివృద్ధి సాధించబడుతుంది. అలాగే కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం, మానవ హక్కులు వంటి వివిధ జనాభా సమస్యలపై ప్రజల అవగాహన పెంచడం ప్రపంచ జనాభా దినోత్సవం లక్ష్యం.

## రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యులు..

26/11 ముంబయి ఉగ్రదాడుల కేసు విచారణ, ఇతర హై–ప్రొఫైల్ క్రిమినల్ కేసుల్లో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేశారు. 1993 ముంబై బాంబు పేలుళ్ల కేసును సైతం వాదించి.. దోషులకు శిక్షలు పడేలా చేశారు. న్యాయ వ్యవస్థపై ఆయనకున్న నిబద్ధత, నిశితమైన వాదన సామర్థ్యం దేశానికి ఎంతో ప్రఖ్యాతిని తీసుకువచ్చాయి. ఆయన 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ తరఫున తరఫున ముంబయి నార్త్ సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి వర్ష గైక్వాడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. మాజీ దౌత్యవేత్త హర్ష్ వర్ధన్ శ్రింగ్లా.. హర్ష్ వర్ధన్ భారత మాజీ విదేశాంగ కార్యదర్శి. అమెరికా, బంగ్లాదేశ్, థాయిలాండ్ రాయబారిగా విధులు నిర్వర్తించారు. ఆయన సీనియర్ దౌత్యవేత్త. అంతర్జాతీయ సంబంధాలు, విదేశాంగ విధానంలో ఆయనకు అనుభవం ఉన్నది. విదేశాంగ కార్యదర్శిగా ఆయన పదవీ కాలంలో అనేక కీలకమైన దౌత్యపరమైన సంప్రదింపుల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ స్థానాన్ని పటిష్టం చేయడంలో గణనీయమైన కృషి చేశారు. 2023లో భారతదేశ జీ20 ప్రెసిడెన్సీకి చీఫ్ కోఆర్డినేటర్‌గా సేవలందించారు. సీ సదానందన్ మాస్టర్.. కేరళకు చెందిన సీ సదానందన్ మాస్టర్ ఉపాధ్యాయుడిగా పని చేశారు. సామాజిక కార్యకర్తగా, బీజేపీ నేతగా సవలందిస్తున్నారు. 1994లో సీపీఎం నేతల దాడిలో ఆయన రెండు కాళ్లను కోల్పోయారు. ఈ ఘటన అప్పట్లో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. 2021 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీజేపీ తరఫున బరిలోకి దిగారు. మీనాక్షి జైన్.. మీనాక్షి జైన్ ప్రముఖ చరిత్రకారిణిగా గుర్తింపు పొందారు. అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తించారు. విద్యారంగంలో ఆమె చేసిన కృషికి 2020లో పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ సభ్యురాలిగా పని చేశారు. భారతీయ సంస్కృతి, సామాజిక అంశాలపై ఆమె చేసిన లోతైన పరిశోధనలు, రచనలు విద్యా రంగంలో ఆమెకు విశేష గౌరవం తెచ్చిపెట్టాయి. ఆమె రచించిన అనేక పుస్తకాలు చారిత్రక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో, భారతీయ వారసత్వాన్ని అర్థం చేసుకోవడంలో దోహదపడ్డాయి. రాజ్యసభకు నామినేట్ అయిన నలుగురు ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ శ్రింగ్లా, 26/11 ముంబై ఉగ్రవాద దాడి కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నికమ్, కేరళ బీజేపీ నేత సీ సదానందన్ మాస్టర్, చరిత్రకారిణి మీనాక్షి జైన్‌కు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దానం నాగేందర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రాకతో భక్తులను కాసేపు నిలుపుచేశారు. భక్తులకు అభివాదం చేసుకుంటూ అమ్మవారిని దర్శించుకొని వెళ్లిపోయిన తరువాత తిరిగి భక్తులు యదావిధిగా అమ్మవారిని దర్శించుకున్నారు.



## నాగార్జున సాగర్‌కు జలకళ..

నందికొండ : నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం రిజర్వాయర్ నుండి గత 15 రోజులుగా కొనసాగుతున్న వరద నీటితో నాగార్జుసాగర్ రిజర్వాయర్‌లో నీటి మట్టం 550.80 (211.5434 టీఎంసీలు) అడుగులకు చేరుకుంది. పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులకు గాను ఇంకా 40 అడుగుల మేర నీరు చేరవలసి ఉంది. శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద ఉధృతి పెరిగితే, నాగార్జునసాగర్ డ్యాం నీటి మట్టం పూర్తి స్థాయికి చేరే లోపే నాగార్జునసాగర్ డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను ఎన్నెస్పీ అధికారులు చేపడుతారు. రోజుకు రిజర్వాయర్‌లో 5 అడుగుల మేర నీరు వచ్చి చేరుతుంది. ఇదే విధంగా కొనసాగితే రానున్న వారం రోజులలో నాగార్జునసాగర్ డ్యాం ఎడమ కాల్వ, డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం క్రస్ట్, జలవిద్యుత్ కేంద్రాల ద్వారా 62983 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి ఎస్ఎల్‌బీసి ద్వారా 1650 క్యూసెక్కుల అవుట్ ఫ్లో కొనసాగుతుంది. ఎడమకాల్వ, కుడికాల్వ, జలవిద్యుత్ కేంద్రాల నీటి విడుదల లేదు. శ్రీశైలంకు 111070 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా, డ్యాం 1 క్రస్ట్ గేట్ల ద్వారా 27295 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## ఎంఎల్‌సి కవిత, ఆమె కుటుంబం నాపై హత్యాయత్నానికి తెగబడింది

ఎంఎల్‌సి కవిత, ఆమె కుటుంబం తనపై హత్యాయత్నానికి తెగబడిందని ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న ఆరోపించారు. ఇలాంటి చర్యలతో బిసి ఉద్యమం ఆగిపోతుందనుకుంటే అది భ్రమే అని చెప్పారు. ఉనికి కోసం అయితే కెసిఆర్‌ను అడగాలని సూచించారు. కెసిఆర్, కెటిఆర్‌పై ఉన్న ఫ్రస్ట్రేషన్ తమపై చూపిస్తామంటే కుదరదని చెప్పారు. మేడిపల్లిలోని తన కార్యాలయంపై తన కార్యాలయంపై జాగృతి కార్యకర్తల దాడిపై ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎంఎల్‌సి కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందని. తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కుని కాల్పులు జరిపేందుకు యత్నించారని చెప్పారు. ఈ తరహా దాడులు చేసినంత మాత్రాన బిసిలు, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు తాము చేసే ప్రయత్నం ఇసుమంత కూడా తగ్గదు అని, మరింత రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తామని వెల్లడించారు. ఇలాంటి వాటికి తాను భయపడను అని పేర్కొన్నారు. రాసి పెట్టుకోండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది అంటూ ఎంఎల్‌సి కవిత ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. బిసిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై తాము పోరాడుతుంటే కవితకు ఎందుకు బాధ%ౌ%? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మా సలహాలను స్వీకరిస్తోందని, పొరపాట్లు జరిగితే సరిచేసుకుంటోందని తెలిపారు. ఇలాంటి దాడులతో మరింత దిగజారి ప్రజల్లో చులకన కావడం తప్ప ఇంకేమీ ఉండదన్నారు. సహచర ఎంఎల్‌సిపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎంఎల్‌సి సభ్యత్వాన్ని రద్దు చేయాలని తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు.





# బాకీ డబ్బుల కోసం బాలుడి కిడ్నాప్

డబ్బుల కోసం మైనర్ బాలుడి కిడ్నాప్‌కు పాల్పడిన నలుగురు సభ్యుల ముఠాలోని ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు నిందితులను హన్మకొండ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. కిడ్నాపర్ల చెర నుండి బాలుడిని సురక్షితంగా రక్షించి, కేసును ఛేదించారు. నిందితుల నుండి ఒక ఆటో, ఒక కత్తి, రెండు పెట్రోల్ బాటిళ్లు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. హనుమకొండ ఎసిపి నరసింహారావు ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ప్రధాన నిందితురాలైన పూరి పద్మ హనుమకొండలో నివాసం ఉంటూ బ్రాహ్మణవాడలోని క్యాటరింగ్ నిర్వహించే రమణ అనే వ్యక్తి వద్ద రోజువారీ కూలిగా పనిచేసేది. కొన్నేళ్ల పాటు పనిచేసిన వారి మధ్య ఆర్థికపరమైన గొడవలు తలెత్తాయి. దీంతో ఆమె మళ్లీ తన స్వగ్రామానికి వెళ్ళిపోయింది. అయితే, రమణ నుండి ఆమెకు డబ్బులు రావాల్సి ఉంది. తన డబ్బులు తనకు తిరిగి రావాలంటే రమణ వద్ద ఉండే అతని దగ్గర బంధువు మైనర్ బాలుడిని కిడ్నాప్ చేయాలని కుట్ర పన్నింది. తన కుమారులైన రాజు, శ్రీకాంత్‌తో పాటు మరో నిందితురాలు జ్యోతికి వివరించడంతో, ఈ నలుగురు నిందితులు మైనర్ బాలుడిని కిడ్నాప్ చేసేందుకు పథకం వేశారు. ఇందులో భాగంగా ఈ నెల నాలుగవ తేదీన సదరు మైనర్ బాలుడు ద్విచక్ర వాహనంపై బయటకి వచ్చిన క్రమంలో ఈ ముఠా సభ్యులు నయీమ్ నగర్ ప్రాంతంలో బలవంతంగా ఆటోలో ఎక్కించుకొని ములుగు మార్గం మీదుగా అశ్వాపురంనకు చేరుకున్నారు. నిందితులు కిడ్నాప్ గురైన బాలుడితో అతని తల్లికి ఫోన్ చేయించి బాలుడి వరసకు మామ అయిన రమణ నుండి 12 లక్షల రూపాయలు ఇస్తే విడుదల చేస్తామని బెదిరించారు. అశ్వారావుపేట, కొత్తగూడెం, కర్కగూడెంతో పాటు మంగపేట ప్రాంతాల్లోని



పరిచయస్తుల ఇండ్లలో బాలుడిని రహస్యంగా ఉంచారు. ఇదే సమయంలో నిందితులు తమ వద్ద ఉన్న కర్రలతో బాలుడిని కొడుతూ పెట్రోల్ పోసి చంపుతామని కత్తితో బెదిరించారు. ఇలా చేస్తున్నా బాలుడి కుటుంబ సభ్యుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో డబ్బులు ఇవ్వవలసిన రమణని కూడా కిడ్నాప్ చేస్తే తమ డబ్బులు తిరిగి వస్తాయని అనుకున్నారు. ఆదివారం ఉదయం ములుగు రోడ్డు మీదుగా అవుటర్ రింగ్ రోడ్డులో ఆటోలో ప్రయాణించారు. అదే సమయంలో హన్మకొండ పోలీసులు యాదవనగర్ పెట్రోల్ పుంపు వద్ద రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చూసి భయపడిన నిందితులు ఆటోను వదిలి పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు, పద్మ, జ్యోతి, రాజును పట్టుకోగా మరో నిందితుడు శ్రీకాంత్ అక్కడి నుంచి తప్పించుకొని పారిపోయాడు. పట్టుబడిన ముగ్గురు నిందితులను అదుపులో తీసుకొని విచారించగా బాలుడిని కిడ్నాప్ చేసినట్లు అంగీకరించారు. దీనితో ముగ్గురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో నిందితుడు శ్రీకాంత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. బాలుడిని అతని తల్లికి అప్పగించారు. కాగా, బాలుడి కిడ్నాప్ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన హన్మకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్, ఎస్ఐ కిషోర్, సల్మాన్ పాషా, కానిస్టేబుల్ అశోక్, కరుణాకర్, సతీష్, వినూష, కారుణ్య, హోమ్ గార్డ్స్ రవి యుగేందర్‌ను ఏసిపి అభినందించారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ-పెద్దమ్మనగర్ పెద్దమ్మతల్లిని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండే విధంగా ఆ తల్లి అందరిని ఆశీర్వదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, వార్డు సభ్యులు మఠం నర్సింగ్గం , మఠం శంకర్, వేల్పుల కనకయ్య, దేవనంది శశికాంత్, కీస రాజేందర్ బూతగడ్డ శ్రవణ్, జక్కుల రమేష్,బిఆర్ఎస్ నాయకులు చొప్పరి వంశీ, చొప్పరి అన్వేష్, వెన్నం రవీందర్, నెత్తెట్ల సతీష్, పల్లె మధు, లవన్ కుమార్, బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో దారుణం..

## హిందూ వ్యాపారిని కొట్టి చంపి, మృతదేహంపై డ్యాన్స్

ఢాకా: బంగ్లాదేశ్‌లో హిందువులపై దారుణాలు ఆగడం లేదు. ఒక హిందూ వ్యాపారిపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. కాంక్రీట్ స్లాబ్‌తో కొట్టి చంపారు. చనిపోయినట్లు నిర్ధారించుకున్న తర్వాత అతడి మృతదేహంపై డ్యాన్స్ చేశారు. ఈ సంఘటనపై బంగ్లాదేశ్‌లోని హిందువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జూలై 9న ఓల్డ్ ఢాకా ప్రాంతంలోని మిట్‌ఫోర్డ్ హాస్పిటల్ ముందు ఈ సంఘటన జరిగింది. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) యూత్ ఫ్రంట్‌కు చెందిన కార్యకర్తలు హిందువైన స్క్రాప్ డీలర్ లాల్ చంద్ సోహాగ్‌పై దాడి చేశారు. కాంక్రీట్ స్లాబ్‌తో మోది అతడ్ని హత్య చేశారు. మరణించినట్లు నిర్ధారించుకున్న తర్వాత సోహాగ్ మృతదేహంపై డ్యాన్స్ చేశారు. ఈ వీడియో క్లిప్ గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కాగా, బంగ్లాదేశ్‌లోని హిందువులు ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పలు యూనివర్సిటీల్లోని హిందూ విద్యార్థులు భారీగా నిరసన తెలిపారు. నిరసన ర్యాలీలు నిర్వహించారు. బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం మూక హింసను అరికట్టడంలో విఫలమైందని ఆరోపించారు. మరోవైపు లాల్ చంద్ సోదరి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. 19 మందిని నిందితులుగా, సుమారు 20 మంది గుర్తు తెలియని వారిని అనుమానితులుగా పేర్కొన్నారు. లాల్ చంద్ హత్యకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేశారు. కాగా, ఈ సంఘటనపై బీఎన్‌పీ స్పందించింది. లాల్ చంద్ సోహాగ్‌ను కొట్టి చంపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురిని పార్టీ నుంచి బహిష్కరించినట్లు పేర్కొంది.

# కోయంబత్తూరు పేలుళ్ల కేసు

## ఎట్టకేలకు ప్రధాన నిందితుడి పట్టివేత

బెంగళూరు : 1996 కోయంబత్తూరు బాంబు పేలుళ్ల కేసులో దాదాపు మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ప్రధాన నిందితుడు, సీరియల్ కిల్లర్ సాదిక్ రాజా అలియాస్ -టైలర్ రాజాను ఎట్టకేలకు అరెస్టు చేశారు. కర్ణాటకలోని విజయపురలో తప్పుడు గుర్తింపుతో నివసిస్తున్న అతన్ని కోయంబత్తూరు పోలీసులు పట్టు-కున్నారు. చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేటకు చెందిన సాదిక్ రాజా 1996 పేలుడు తర్వాత పరారీలో ఉన్నాడు. పోలీసు వర్గాల ప్రకారం.. నిందితుడు ఒకే చోట ఉండకుండా పలు రాష్ట్రాలకు మారుతూ తప్పించుకు తిరిగాడు. మొదట తమిళనాడు నుండి బెంగళూరుకు, తరువాత హుబ్బళ్లికి, చివరికి విజయపురలో స్థిరపడ్డాడు. గత 12 సంవత్సరాలుగా, అతను కూరగాయల వ్యాపారిగా పనిచేస్తూ, మారు పేరుతో నివసిస్తూ, తక్కువ ప్రొఫైల్ జీవితాన్ని గడిపాడు. అతను హుబ్బళ్లిలో ఒక స్థానిక మహిళను కూడా వివాహం చేసుకున్నాడు. ఇది అతను సమాజంలో కలిసిపోవడానికి మరింత సహాయపడింది. సాదిక్ రాజా 1996 కోయంబత్తూరు పేలుడులో పాల్గొనడమే కాకుండా.. మధురై, నాగూర్ పేలుళ్లతో సహా ఇతర ప్రధాన సంఘటనలలో కూడా పాత్ర పోషించాడని దర్యాప్తులో వెల్లడైంది. అతనిని గుర్తించకుండా ఉండటానికి.. తన పేరు, గెటప్, నివాసాన్ని మారుస్తూ తిరిగినట్లు- పోలీసులు నిర్ధారించారు. చివరికి.. కోయంబత్తూరు పోలీసులు పక్కా విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా రంగంలోకి దిగి అరెస్టు చేశారు. చివరి దశ వరకు విజయపురలోని స్థానిక పోలీసులకు కూడా వివరాలను దాచిపెట్టి, ఈ ఆపరేషన్ అత్యంత రహస్యంగా నిర్వహించారు. తమిళనాడు ఉగ్రవాద నిరోధక దళం, కోయంబత్తూరు నగర పోలీసుల సంయుక్త బృందం ఈ ఆపరేషన్‌కు నాయకత్వం వహించింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. 'అరెస్టు నుంచి తప్పించుకునేందుకు సాదిక్ తన పేరు, నివాసాన్ని మార్చుకుంటూనే ఉన్నాడు. విచారణ, ఇతర నిందితుల నుండి వచ్చిన ఇన్‌పుట్‌ల ద్వారా అతన్ని పట్టు-కున్నాం' అని చెప్పారు. సాదిక్ రాజాను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం తమిళనాడుకు తరలించారు. 29 ఏళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పట్టు-కోవడంలో కీలక పాత్ర పోషించిన 2023లో స్థాపించబడిన ఉగ్రవాద నిరోధక దళాన్ని ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ అభినందించారు.

# కిరాణా షాప్ మాటున స్మార్ట్ కిడ్జ్ ప్రైవేట్ పాఠశాల పాఠ్యపుస్తకాల విక్రయం

**స్వయానా జిల్లా అధికారి పుత్రుడు చదివే స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలోనే ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన**

**నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ట్రినిటీ, స్మార్ట్ కిడ్జ్, పల్లవి,యూనివర్సల్ ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**






పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) : పుస్తకాల పేరుతో లక్షల్లో వ్యాపారం అనే శీర్షికన ది క్రైమ్ న్యూస్ దినపత్రికలో పాఠశాలల ప్రారంభంలోనే వార్త కథనాలు ప్రచురితమైన ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడంతో విద్యార్థి యువజన సంఘాల నాయకులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల తీరుపై మండిపడుతున్నారు. పుస్తకాలు మావి నోట్బుక్కులు మీవి అంటూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను అడ్డగోలుగా దోచుకుంటున్న తీరుపై డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల దందాపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయి అనడానికి పెద్దపల్లి జిల్లా హనుమాన్ నగర్ లోని స్మార్ట్ కిడ్స్ పాఠశాలె నిదర్శనం పెద్దపల్లిలోని రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక కిరాణా షాపులో స్మార్ట్ కిడ్జ్ ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన పుస్తకాలను నిల్వ ఉంచి అదే సమీపంలో మరొక షెట్టర్ లో ట్రినిటీ సీబీఎస్ సి ప్రైవేట్ పాఠశాల కు చెందిన పుస్తకాలను విద్యార్థులకు అధిక రేట్లకు విక్రయించడం సంబంధిత విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అనేటువంటి విమర్శలు లేకపోలేదు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా స్వాతి బుక్ హౌస్,శ్రీరామ బుక్ స్టాల్, విద్యార్థి బుక్ హౌస్ ల తో పాటుగా ఇంకా కొన్ని బుక్ స్టాల్స్ కు మాత్రమే పాఠ్యపుస్తకాల అమ్మకానికి విద్యాశాఖ అధికారులు అనుమతి ఇచ్చామని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏ ఒక్క బుక్ స్టాల్ గాని ఏ ప్రైవేటు పాఠశాలలకు గానీ పుస్తకాల అమ్మకానికి అనుమతులు ఇవ్వలేదని పలు పత్రిక ప్రకటనల ద్వారా విద్యాశాఖ అధికారులు తెలియజేసినప్పటికీని వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ కిరాణా షాపు మాటున షెట్టర్ ల మాటను అధిక రేట్లకు స్మార్ట్ కిడ్జ్ %ఽ% ట్రినిటీ పాఠశాల యాజమాన్యం పుస్తకాలను విక్రయిస్తున్నది పెద్దపల్లి జిల్లా కేంద్రంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాలతో పాటుగా పలు ప్రైవేట్ పాఠశాలలు పాఠ్యపుస్తకాలను మరియు నోట్ పుస్తకాలను అమ్ముతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ ఒక్క పాఠశాలను కూడా తనిఖీలు చేసి సీజ్ చేసినటువంటి దాఖలాలు కనిపించడం లేదు విద్యాశాఖ అధికారులు ఆఫీసు గదలకే పరిమితమై పలు ప్రైవేట్ విద్యా సంస్థలు పుస్తకాల అమ్మకం పేరిట దోచుకుంటున్నప్పటికిని పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారు ఆ రోజుల్లో చదువుకునే పాఠశాలను పళ్ళెత్తు మాటంటే విద్యార్థులను గురువులు కఠినంగా దండించేవారని పుస్తకాన్ని కాలితో తాకితే చేతితో మొక్కేవరకు చదువు రాదని బెదిరించేవారని అంతటి ఔన్నత్యం ఉన్న పాఠశాల పేరును కాసుల కోసం విద్యార్థుల కాళ్లకు వేసుకునే సాక్సులకు మరియు చెమట తుడుచుకునే కర్చీఫ్ లకు సైతం పేరును ముద్రించి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు విక్రయిస్తున్నారని ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను మరియు నోటు పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించే ఇతర వస్తువులను అధిక రేట్లకు విక్రయిస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలతో పాటు స్మార్ట్ కిడ్జ్%ఽ% ట్రినిటీ %ఽ%పల్లవి %ఽ% యూనివర్సల్ ప్రైవేట్ పాఠశాలలపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ డైరెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

# బీజేపీకి నమ్మకం లేకే రాజ్యాంగంపై నిర్లక్ష్యం

## మాజీ ఎంపీ సుభాషిణి ఆలీ




జోగులాంబ గద్వాల : భారత రాజ్యాంగంపై బీజేపీ నమ్మకం లేదని అందుకనే రాజ్యాంగం అమలులో నిర్లక్ష్యం చేస్తుందని మాజీ ఎంపీ సుభాషిణి ఆలీ ఆరోపించారు. ఆవాజ్ రాష్ట్ర 3 వ మహాసభల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మక్కా మసీదు నుంచి పట్టణ పుర విధులలో ర్యాలీ నిర్వహించి, తేరు మైదానంలో బహిరంగ సభను నిర్వహించారు. ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రెహమాన్ సభాధ్యక్షతన నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. రాజ్యాంగం స్థానంలో బీజేపీ మనుస్మృతి అమలులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. సీఏఏ ,ఎన్ఆర్సీ చట్టం వల్ల మైనార్టీ హక్కులకు భంగం కలిగిందని అన్నారు. పరదచాటున ఉన్న మైనార్టీ మహిళలు తమ హక్కుల కోసం రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మైనారిటీ ల దేశభక్తిని ఎవరూ గుర్తించవలసిన అవసరం లేదని తెలిపారు. తాము భారతదేశ పౌరులమని అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తమకు సర్వ హక్కులు కల్పించారని అన్నారు. స్వశక్తి తో అన్ని రంగాలలో మహిళలు ముందుకు వెళుతుంటే బీజేపీ మాత్రం మహిళ హక్కులను నిరాకరిస్తున్నదని విమర్శించారు. భేటీ పడావో.. భేటీ బచావో అంటూ నినాదాలు ఇస్తున్న బీజేపీ అధికారంలో ఉన్న యూపీ, బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఆడ పిల్లలపై జరుగుతున్న అరాచకాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి సరితమ్మ , గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జబ్బార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, జేఏసీ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు తాహేర్, పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ పాషా, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్, వివిధ సామాజిక ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హిందీతో ఒరిగిందేంటి?

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి భాషా తేనెతుట్టెను తట్టిలేపింది. బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర సర్కార్లను ముందుపెట్టి హిందీని బలవంతంగా రుద్దాలని చూసిన మోదీ సర్కారుకు భంగపాటు ఎదురైంది. 'నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020' ముసుగులో ప్రాథమిక విద్యలోనూ థర్డ్ లాంగ్వేజ్‌గా హిందీని తప్పనిసరిగా చేద్దామని చూసిన మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వంపై ఆ రాష్ట్రంలో నిరసనలు వ్యక్తమవుతుండటమే అందుకు నిదర్శనం. ఈ నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ఫడణవీస్ సర్కారు వెనక్కి తగ్గాల్సి వచ్చింది. అయితే, 'ఆప్షనల్' పేరిట, అధ్యయన కమిటీ రూపేణా దొడ్డిదారిన హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నాలు కొనసాగుతుండటంతో మహారాష్ట్రలో భాషా వివాదం ఇంకా రగులుతూనే ఉన్నది. హిందీ భాషను బలవంతంగా రుద్దడంపై ఇప్పటికే పలు రాష్ట్రాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. మోదీ సర్కారు తీసుకొచ్చిన త్రీ లాంగ్వేజ్ పాలసీని తమిళనాడు సహా దేశంలోని అనేక రాష్ట్రాలు మొదటినుంచీ వ్యతిరేకిస్తున్నాయి. బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నంగా ఈ నిర్ణయాన్ని అన్ని వర్గాలు అభివర్ణిస్తున్నాయి. ఈ వివాదం ఇప్పుడు మహారాష్ట్రలో అగ్గిరాజేసింది. స్టేట్ బోర్డు ఆధ్వర్యంలో నడిచే మరాఠా, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ప్రాథమిక విద్యలోనూ (గ్రేడ్-1 నుంచి గ్రేడ్-5) హిందీని థర్డ్ లాంగ్వేజ్‌గా తప్పనిసరి చేస్తూ ఏప్రిల్ 16న మహారాష్ట్ర సర్కారు ఉత్తర్వులు జారీచేయడంతో మహారాష్ట్రలో భాషా కుంపటి రాజుకుంది. మరాఠా, ఇంగ్లీష్ మీడియం మినహా ఇతర మీడియం పాఠశాలల్లో ప్రాథమిక విద్యలో ఇప్పటికే థర్డ్ లాంగ్వేజ్ విధానం అమల్లో ఉండగా.. మరాఠా, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో మాత్రం గ్రేడ్-5 నుంచి మాత్రమే థర్డ్ లాంగ్వేజ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. కనీస అధ్యయనం లేకుండా, చర్చలు చేయకుండా చిన్నారులపై హిందీని రుద్దడంపై ఆ రాష్ట్ర మేధావులు, భాషావేత్తలు, విద్యావేత్తలు, సాహితీవేత్తలు, ప్రాంతీయ భాషాభివృద్ధి సంస్థలు, రాజకీయ పార్టీల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. ప్రాథమిక విద్యలో థర్డ్ లాంగ్వేజ్‌ను అమలు చేయడం, పైగా హిందీని రుద్దాలని చూడటాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది సాంస్కృతికంగా మరాఠా భాషను దెబ్బకొట్టడమేనని వారు మండిపడుతున్నారు. ఆరెస్సెస్ విధానం 'హిందీ, హిందూ, హిందుస్థాన్'లో భాగంగా మహారాష్ట్ర సర్కారు హిందీని తమ నెత్తిన రుద్దుతున్నదని పలువురు విమర్శించారు. చివరికి ప్రభుత్వం నియమించిన భాషా సలహా కమిటీ సైతం ఈ నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలో హిందీ తప్పనిసరి కాదని మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే ప్రకటించాల్సి వచ్చింది. అయితే, హిందీని జనరల్ థర్డ్ లాంగ్వేజ్‌గా పేర్కొంటూ జూన్ 17న మహారాష్ట్ర సర్కారు మరో ఉత్తర్వు జారీచేసింది. దేశంలోని ఏదైనా భాషను థర్డ్ లాంగ్వేజ్‌గా ఎంచుకోవచ్చని కానీ, కనీసం 20 మంది విద్యార్థుల నుంచి ఆ మేరకు డిమాండ్ రావాలని ఆ ఉత్తర్వులో పేర్కొనడంపై మహారాష్ట్రలో మరోసారి దుమారం చెలరేగింది. హిందీ వివాదం మహారాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులను తీసుకొచ్చింది. మరాఠాల ఆత్మగౌరవమే తమ పార్టీ సిద్ధాంతమని చెప్పుకొనే మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన ఈ విషయంపై తీవ్రంగా స్పందించింది. 'మనం హిందువులం, హిందీలం కాదు' అని ఆ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే ఘాటుగా స్పందించారు. ఈ వివాదం ఠాక్రే సోదరుల కలయికకు మార్గం సుగమం చేసింది. రెండు దశాబ్దాల రాజకీయ వైరాన్ని పక్కనపెట్టి రాజ్ ఠాక్రే, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే ఒకే వేదికను పంచుకున్నారు. 'హిందీ మాట్లాడే రాష్ట్రాలన్ని మహారాష్ట్ర కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. ఆ రాష్ట్రాల ప్రజలు హిందీ మాట్లాడని రాష్ట్రాలకు వలసపోతున్నారు. హిందీ వల్ల వారికేమైనా ఒరిగిందా? మరి మేం ఎందుకు హిందీ నేర్చుకోవాలి?' అని రాజ్ ఠాక్రే బీజేపీ పాలకులను ప్రశ్నించారు. 'ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్‌లో థర్డ్ లాంగ్వేజ్‌గా ఏ భాష ఉంది' అని ఉద్ధవ్ ఠాక్రే నిలదీశారు. మరోవైపు మహాయుతి కూటమిలోనూ 'హిందీ' రగడ మొదలైంది. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కూడా సొంత ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. గ్రేడ్-4 వరకు హిందీని అమలు చేయకూడదని ఆయన చెప్పడంతో ఫడణవీస్ సర్కారు కంగుతిన్నది.

# సంపాదకీయం

## మూతులు తెరిస్తే బూతులేనా?

'నిండా మునిగినోడికి సలెక్కడిదన్నట్టు' రాజకీయ నిచ్చెనలో తిట్లనే నమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు అధికార పీఠం ఎక్కాక కూడా వాటిని వదులుకోవడానికి, నోటిని అదుపులో పెట్టుకోవడానికి ఇష్టపడటం లేదు. అధికార హోదాలో హుందాగా ఉండాలన్న సోయి వాళ్లకు లేకుండాపోయింది. పైగా, తాము పెరిగిన నేపథ్యం అలాంటిది కాబట్టి, మాటలు కూడా అలా వస్తాయంటూ తమ వాచాలత్వాన్ని తామే సమర్థించుకుంటున్నారు. రాజకీయ వేదికలు, పరిపాలనా వేదికలు, టీవీ చర్చా కార్యక్రమాలు అన్న తేడా లేకుండా మైకు దొరికితే చాలు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుంటున్నారు. 'తొక్కి నార తీస్తా', 'పండబెట్టి తొక్కుతా', 'పేగులు మెడలేసుకుంటా', 'బట్టలిప్పదీసి ఊరంతా తిప్పుతా' లాంటి మాటలు తమ పదవులకు వన్నె తెస్తాయని అనుకుంటున్నారేమో పాపం! మాజీ మంత్రి హరీశ్‌రావు రాజకీయ అనుభవమంత కూడా వయస్సులేని చోటా మోటా నాయకులు ఆయనపై అవాకులు, చెవాకులు పేలుతున్నారు. తమ నాయకుడు తిట్లతోనే ముఖ్యమంత్రి అయ్యారు, తాము కూడా ఎవరిని పడితే వారిని తిడితేనే పదవులు ఇస్తారేమోననే భ్రమలో వాళ్లున్నట్టున్నారు. కానీ, అది అసాధ్యం. అధికార పక్షమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేసే హక్కు ప్రతిపక్ష నేతలుగా ఉన్న మాలాంటి వాళ్లకు ఉంటుంది. సలహాలు ఇచ్చే అధికారం ఉంటుంది. వాటిని పరిగణనలోకి తీసుకొని అమలు చేయాలి తప్ప, ఎవరు మాట్లాడితే వాళ్లమీదికి పెంకలో వేసిన మక్కగింజల్లా ఎగిరెగిరి పడతామంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు. అంతేకాదు, సమస్యలను పక్కదోవ పట్టించడానికి వ్యక్తిగత దూషణలకు, ఆరోపణలకు దిగుతున్నారు. బీఆర్ఎస్, ఆ పార్టీ నాయకులపై అసత్యాలు, అబద్ధాలు, వదంతులు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకొంటున్నారు. నిజానికి ఏదో వెలగబెడుతుందని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. ఆరు గ్యారెంటీల ఆశజూపి ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ నాయకుల అసలు స్వరూపం బయటపడటంతో ఇప్పుడు ప్రజలే కాంగ్రెస్ నాయకులను రాయలేని భాషలో తిడుతున్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు కమీషన్ల కోసం కక్కుర్తి పడుతూ హైదరాబాద్‌లో తిరుగకుండా రాష్ట్రం నలుమూలలా తిరిగితే తెలుస్తుంది ప్రజలు వారిని ఏ విధంగా సన్మానిస్తారో. రాష్ట్ర అభివృద్ధిపై సమీక్షలు జరుపకుండా, రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయకుండా కాలయాపన చేస్తున్నారు. ఈ తప్పులను కప్పిపుచ్చడానికి కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నారు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్, మరికొన్నిరోజులు ఈ-కార్ రేసింగ్‌లో అవినీతి, అక్రమాలు అంటూ పబ్బం గడిపారు. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ జరుగలేదని స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో పని చేసే పోలీసులే తేల్చిచెప్పడంతో హస్తం నాయకుల మొహాలు చిన్నబుచ్చుకున్నాయి. 'నోరు మంచిదైతే ఊరు మంచిదైతది' అనే సామెత కాంగ్రెస్ నాయకులకు తెలియదనుకోలేం. అడ్డూ, అదుపూ లేకుండా జాలువారే తిట్ల వల్ల మీడియాలో ప్రచారం ఎక్కువగా లభిస్తుందనుకుంటే ఒక్కరోజు కోసం మూతిమీసాలు గొరిగిచ్చుకున్నట్టవుతుందనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. 'ఏ చెట్టూ లేని చోట ఆముదం చెట్టే మహా వృక్షం' అన్నట్టు.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన నాయకులు లేకపోవడంతో అసమర్థులకు కూడా పదవులు దక్కుతున్నాయి. ఆ పదవులు ఉన్నాయి కదా అని పెదవులను ఇష్టారీతిన ఆడిస్తామంటే ప్రజలు సహించరు. దబ్బునంలో దారం పెట్టి ఆ పెదవులకు కుట్లు వేయడమూ ప్రజలకు తెలుసు. స్వయాన ముఖ్యమంత్రే సమయం, సందర్భంతో సంబంధం లేకుండా తిట్ల పురాణం అందుకుంటున్నారు. తెలంగాణ విధాత, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ చావును కోరుకోవడం ఏలికల సంస్కారహీనానికి నిదర్శనం. హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దిన కేటీఆర్‌పై అవాకులు చెవాకులు పేలారు. 'తొక్కి నార తీస్తా', 'లాగులో తొండలేస్తా', అంటూ తెలంగాణ సమాజానికి కొత్త బూతులు నేర్పారు. జర్నలిస్టులనే సోయి కూడా మరిచి సీఎం సొంతూరులో అతని సోదరుడు ఆడబిడ్డలను నడిరోడ్డుపై పరిగెత్తించారు. లగచర్లలో దుశ్శాసన పర్వానికి తెరలేపారు. ఒక సందర్భంలో అసెంబ్లీ సాక్షిగా మహిళా జర్నలిస్టులను 'బట్టలిప్పదీసి ఊరంతా తిప్పుతా' అని బరితెగించి మాట్లాడారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ అతిస్వల్ప తేడాతో అధికారంలోకి వచ్చింది. ఈ అత్తెసరు మెజారిటీకే అత్తరు పూసుకొని మరీ ఎగురుతున్నారు కాంగ్రెస్ నాయకులు. ఇప్పటికే దాదాపు రెండేండ్లు గడిచిపోయాయి. ఇంకో మూడేండ్లు గడిస్తే మళ్లీ ఎన్నికలు జరుగుతాయి. అప్పుడే ప్రజల వద్దకు పోతామనుకుంటే ప్రజలు కూడా అప్పుడు మిమ్మల్ని ఎక్కడికి పంపించాలో అక్కడికే పంపిస్తారు. అందుకే కాంగ్రెస్ నాయకులు ఇకనైనా వ్యక్తిగత విమర్శలను మానుకోవాలి. తమ పోషణ కోసం దూషణలు చేస్తామంటే కుదరదు. పరిపాలనపై దృష్టిపెట్టి ప్రజల బాగోగులను చూసుకోవాలి. అంతేకానీ, ఆకాశాన్ని చూస్తూ పైకి ఉమ్మితే అది ఎవరి మీద పడుతుందో చిన్నపిల్లాడినడిగినా చెప్తాడు. అధికారంలో ఉన్నది మీరు, కుర్చీల్లో కూర్చుంటున్నది మీరు. ప్రజలు ఇచ్చిన అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే క్రమంలో విఫలమవుతూ ఇంకా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తామంటే ఎట్లా? తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత, తొమ్మిదినర్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ కూడా బూతులు మాట్లాడలేదు. హుందాగా పాలన సాగింది. ఏపీలో అధికార పక్షమైనా, ప్రతిపక్షమైనా అక్కడి రాజకీయ నాయకులు మాట్లాడే బూతులు విన్నప్పుడల్లా తెలంగాణ రాజకీయాలు బాగుంటాయని రాజకీయ పండితులే ప్రశంసించేవారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రతిపక్ష నాయకులు తమ విమర్శలకు, ఆరోపణలకు ఎలాంటి భాష వాడినా అధికారపక్షం మాత్రం హుందాగా వ్యవహరించింది. వాళ్లను తిరిగి ఒక్క మాట కూడా అనలేదు. కానీ, కాంగ్రెస్ పాలకులు అలా కాదు. స్వయాన ముఖ్యమంత్రే సమయం, సందర్భంతో సంబంధం లేకుండా తిట్ల పురాణం అందుకుంటున్నారు. తెలంగాణ విధాత, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ చావును కోరుకోవడం ఏలికల సంస్కారహీనానికి నిదర్శనం. హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దిన కేటీఆర్‌పై అవాకులు చెవాకులు పేలారు. 'తొక్కి నార తీస్తా', 'లాగులో తొండలేస్తా', అంటూ తెలంగాణ సమాజానికి కొత్త బూతులు నేర్పారు. జర్నలిస్టులనే సోయి కూడా మరిచి సీఎం సొంతూరులో అతని సోదరుడు ఆడబిడ్డలను నడిరోడ్డుపై పరిగెత్తించారు. లగచర్లలో దుశ్శాసన పర్వానికి తెరలేపారు. ఒక సందర్భంలో అసెంబ్లీ సాక్షిగా మహిళా జర్నలిస్టులను 'బట్టలిప్పదీసి ఊరంతా తిప్పుతా' అని బరితెగించి మాట్లాడారు. ముఖ్యమంత్రి బాటలోనే మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నడుస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో ఓ మహిళా మంత్రి వ్యాఖ్యలు యావత్ తెలంగాణను ముక్కున వేలేసుకునేలా చేశాయి. మంత్రి, అందులోనూ మహిళ.. ఇలా ఎలా మాట్లాడుతారని అందరూ ముక్తకంఠంతో ఖండించారు. తర్వాత చాలా సందర్భాల్లో కాంగ్రెస్ సీనియర్, జూనియర్ నాయకులు బీఆర్ఎస్‌పై విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. వ్యక్తిత్వ హననానికి తెగించారు. ఇప్పటికీ వదంతులు ప్రచారం చేస్తున్నారు. సాధారణంగా ఎక్కడైనా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తాయి. అధికారపక్షం సమాధానం ఇస్తుంది. కానీ, తెలంగాణలో ఉల్టా పల్టా రాజకీయాలు నడుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకులు అడ్డగోలు మాటలు మాట్లాడుతుంటే, బీఆర్ఎస్ నేతలు ఓపికగా జవాబులిస్తున్నారు. బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. మొన్న ఒక మిత్రుడు%లొ% 'తెలంగాణ రాజకీయాలు ఏపీని తలపిస్తున్నాయ'ని చెబితే తలకొట్టేసినంత పనైంది. ఏపీలాగే ఇప్పుడు తెలంగాణలోనూ తిట్లు, బూతులు ఒక భాగమైపోతున్నాయి. మూతులు తెరిస్తే బూతులు వస్తున్నాయి. సోషల్ మీడియా వేసే వెర్రితలల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ క్రెడిట్ అంతా కాంగ్రెస్ పార్టీదే. బహుశా పక్క రాష్ట్రంలోని తమ గురువు నుంచి నేర్చుకున్న పాఠాలు ఇవేనేమో! ఎంతైనా.. ఒకే గూటి పక్షులు కదా.

# పెరుగుతున్న నిత్యావసర ధరలు



## చోద్యం చూస్తున్న ప్రభుత్వాలు

న్యూఢిల్లీ : అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు. ఇప్పుడు సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. వ్యాపారులు కూడా సమయం చూసి ధరలు పెంచేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. దీనికితోడు జీఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పున నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పున ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.2వేల వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పున తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.950అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పునే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పున భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పున విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.560కి చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగ్గగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఇవన్నీ కూడా తగ్గింప ప్రయత్నాలు చేయడం లేదు.

# రైతును విస్మరించిన కాంగ్రెస్

## కాంగ్రెస్‌పై భ్రమలు తొలగి పోయాయి

నిజామాబాద్ : వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇవ్వడంలేదు. రుణమాఫీ సరిగా చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని శనివారం నాడిక్కడ తనను కలిసిన మీడియా మిత్రులతో అన్నారు. ఇందులో భాజపా పాత్ర కూడా ఉందని ఆరోపించారు. తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ పాలన ప్రమాదకరంగా మారిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. అన్నదాతలకు బిఆర్ఎస్, కెసిఆర్ ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల రైతులు, వారి కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. ఒక్కకెసిఆర్ మాత్రమే రైతులకు మేలు చేయగలరని ప్రజలకు కూడా తెలిసిపోయిందని అన్నారు. రైతుల్ని ఆత్మగౌరవంతో బతికేలా చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కల్పిస్తోం దని ఆరోపించారు. రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధార పడ్డారు. అది ప్రమాదం అంచున ఉంది. వ్యవసాయాన్ని కాపాడు కోవడం ద్వారా తెలంగాణ సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో కెసిఆర్ కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. రైతు ఆత్మగౌ౦ంవంతో బతికేం దుకు కావాల్సిన అన్ని రకాల నిర్ణయాలు తీసుకున్నారు. రుణమాఫీ, గిట్టుబాటు ధర, పంటలకు బీమాపై బిఆర్ఎస్ అనేక చర్యలు తీసుకోగా ఇప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ కాలం గడుపుతోందని అన్నారు. పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తే రైతులు ఆత్మగౌరవంతో బతుకు తారని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని విస్మరించా యని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి సమస్యలను బిఆర్ఎస్ మాత్రమే పరిష్కరిస్తుందిన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వేలమంది రైతులు, విద్యార్థులు బలయ్యారని అన్నారు.

# డీజిల్ లోడుతో వెళ్తున్న గూడ్స్ రైలులో మంటలు




చెన్నై: తమిళనాడులోని తిరువల్లూరు సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. డీజిల్ తరలిస్తున్న గూడ్స్ రైలులో మంటలు అంటుకున్నాయి. ఇండియన్ ఆయిల్ కంపెనీ డీజిల్‌తో 52 వ్యాగన్లతో కూడిన గూడ్సు రైలు చెన్నై పోర్టు నుంచి బెంగళూరుకు వెళ్తున్నది. ఈ క్రమంలో తిరువల్లూరు సమీపంలో రైలులోని ఓ వ్యాగన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి ఐదు వ్యాగన్లకు వ్యాపించడంతో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో నల్లటి పొగలు దట్టంగా అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేసేందుకు యత్నిస్తున్నారు. రెండు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కాగా, ప్రమాదం నేపథ్యంలో అప్రమత్తమైన రైల్వే అధికారులు ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అదేవిధంగా చెన్నై-అరక్కోణం మధ్య రైళ్ల రాకపోకలను ఆపివేశారు. ప్యాసింజర్ రైళ్లను దారిమళ్లిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియ్సా ఉన్నది.

## బీహార్ ఓటర్ లిస్టులో బంగ్లా, నేపాల్, బర్మా దేశస్తులు..!

బీహార్ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఆ రాష్ట్ర ఓటర్ల జాబితాను సవరిస్తోంది. ఈ సవరణ జూన్ 24 ప్రారంభమైంది. అయితే ఈ సవరణపై ప్రతిపక్ష మహాకూటమి తీవ్ర విమర్శలు చేస్తోంది. మహా కూటమికి అనుకూలంగా ఉండే నిరుపేద ఓటర్లను జాబితాను తొలగించేందుకే ఈసీ ఓటర్ల జాబితాను సవరిస్తోందని ఆరోపిస్తోంది. అయితే ఇప్పటివరక జరిగిన సర్వే ప్రకారం.. బీహార్ ఓటర్ల జాబితాలో అనేక మంది బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ దేశస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఈసీ వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం.. బంగ్లా, నేపాల్, మయన్మార్ దేశాలకు చెందిన అనేక మంది ప్రస్తుతం రాష్ట్రంలో నివాసముంటున్నారని సర్వేలో తేలింది. వారంతా ఆధార్ కార్డులు, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు లాంటి వాటిని అక్రమ మార్గాల ద్వారా పొందినట్లు సమాచారం. సర్వే చేస్తున్న క్షేత్రస్థాయి అధికారులు ఇలాంటి వారిని అనేక మందిని గుర్తించినట్లు తెలుస్తోంది. అక్రమ ఓటర్ల పేర్లను ఆగస్టు 1 నుంచి 30 వరకు గుర్తించి జాబితా నుంచి తొలగించనున్నట్లు ఈసీ వర్గాలు తెలిపాయి. అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేడమే లక్ష్యంగా ఈ సర్వే ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. కాగా ఇలాంటి సర్వేను చివరిసారిగా 20 ఏళ్ల క్రితం చేశారు. అప్పటి నుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు.

# బాధాతప్తులకు అండ అవసరం !

తిరుమల : విజయం సాధించిన వారినే ప్రజలు వెన్నంటి ఉంటారు. అతడిని అంతా తమవారుగా పొగిడేస్తారు. అలా అతడిని అంటిపెట్టుకుని ఎంతోమంది ఉంటారు. అది లోక సహజం. అపజయం పొందిన వ్యక్తికి ఆసరాగా నిలవడమే నిజానికి గొప్ప విషయం. ఆ సమయంలో వ్యక్తపరచే సంఘీభావం ఓటమి పాలైన మనిషికి వెన్నుదన్ను అవుతుంది. తనకు మానసిక ప్రశాంతత ప్రసాదించిన వ్యక్తిని ఎన్నటికీ మరవడు. జీవితమంటే కష్ట సుఖాల పడుగు పేక. బాధల్లో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వ భావనకు తొలి మెట్టు. కొంతమంది అకారణంగా మాటల ఈటెలతో ఎదుటివారి మనసును గాయ పరుస్తారు. అది వారి నైజం. శారీరక గాయంలా, మానసిక గాయం బయటికి కనిపించదు గాని ఆలోచనలను అస్థిరపరుస్తుంది. అటువంటివారిని కనిపెట్టి ఉపశమనంగా చెప్పే మాటలు మనసు గాయానికి చల్లదనాన్ని ఇచ్చే లేపనమై కర్తవ్యాసక్తులను చేస్తాయి. అందరూ మానసికంగా దృఢంగా ఉండరు. మానసిక అధైర్యులు ఉంటారు. వారిని కనిపెట్టుకుని ఉండాలి. వీలైనంత వరకు వారితో గడుపుతూ మాటల ఉత్ప్రేరకాన్ని అందిస్తుండాలి. మనసు నెమ్మదించిన మనిషికి ఆకాశమే హద్దు. అలాంటి వారే విజయం సాధిస్తారు.



ఆధ్యాత్మికం

# న్యాయ వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సంరక్షణకు కృషి చేయాలి

◆ రాష్ట్ర హై కోర్టు జడ్జి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ ◆ ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయ వ్యవస్థ ◆ పెండింగ్ కేసులు పరిష్కారానికి అందరూ సహకరించాలి ◆ ఓదెల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జి







**పెద్దపల్లి ప్రతినిధి :** న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హై కోర్టు జడ్జి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఓదెల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హై కోర్టు జడ్జి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్, హై కోర్టు జడ్జీలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి విచ్చేశారు.రాష్ట్ర హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు.రాష్ట్ర హై కోర్టు జడ్జి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ, ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పడటం చారిత్రాత్మిక అంశమని, దీని వల్ల ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు.పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని , న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు.న్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమాంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని తెలిపారు.న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు, జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రానికి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు.అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు హైకోర్టు జడ్జి లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని అందరు బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హుజరాబాద్ ఆల్ ఫోర్స్‌లో ఉచిత హెల్త్ క్యాంప్ విశేష స్పందన...









**హుజురాబాద్ జులై 13 :** హుజూరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఆదివారం రోజున ఉచిత హెల్త్ చెకప్ ని, విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు ఆదిత్య ఐ కేర్ వారి సహకారంతో నిర్వహించామనీ, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకి పిల్లల వైద్య నిపుణుడైన గంధం రవివర్మ పిల్లలను పరీక్షించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యల ఆధారంగా పిల్లలకు ఉచిత మందులు అందించారు. అలాగే కంటి పరీక్షలు, రక్త నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులు బలమైన ఆహారం తీసు కోవాలని, పిల్లలకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని, అలాగే చిన్న సమస్యలకు సైతం సొంత వైద్యం చేయకుండా డాక్టర్ ను సంప్రదించాలని తెలియజేశారు. తదనంతరం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సరైన ఆహారం తీసుకుంటే ఎదుగుదల బాగుంటుంది అని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అలాంటప్పుడే విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని, అప్పుడే చక్కగా నేర్చుకుంటారని తెలియజేశారు. తదనంతరం ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రవివర్మ, అలాగే హాస్పిటల్ యాజమాన్యాన్ని శాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజేత హాస్పిటల్స్ నిర్వాహకుడు దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది మరియు ఆదిత్య ఐ కేర్ సిబ్బంది అనిల్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే పరిణామాలపై ప్రభుత్వాలదే బాధ్యత

### - ఇట్లు మధ్యాహ్న భోజన కార్మికులు ఇల్లంతకుంట



**ఇల్లంతకుంట, జూలై 13,:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో మిడ్ డే మీల్స్ మండలాద్యక్షుడు జి.రాజా ఆద్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. మిడ్ డే మిల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ సమావేశానికి హాజరై మాట్లాడుతూ.... మధ్యాహ్న భోజన కార్మికులకు ఎనిమిది నెలల కోడిగుడ్లు, నాలుగు నెలల పిల్లల మెస్ చార్జీలు, జీతాలు పెండింగ్లో ఉన్నాయని, భోజనంలో రెండు కూరలు వడ్డించాలని కార్మికులపై ఉపాధ్యాయులు ఒత్తిడి చేస్తున్నారని, నిత్యవసర సరుకుల ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి కార్మికులపై భారాన్ని మోపాయని, ఒక్క విద్యార్థికి 30 రూపాయలు ఇస్తే వడ్డించగలమని లేదంటే ఆగస్టు 10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామన్నారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్నా 600ల జీతంతో కుటుంబాన్ని కార్మికులు ఎలా పోషించుకోవాలో ప్రధాన మంత్రి కార్మికులకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు.అన్ని జిల్లాల్లో వంట చేయడానికి సామాగ్రి సరఫరా చేసి రాజన్న సిరిసిల్ల జిల్లాకు మాత్రం ఇప్పటివరకు సరఫరా చేయలేదని వంట చేయడానికి పాత్రలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని, ఇస్తామన్న గ్యాస్ సిలిండర్లు ఇప్పటికీ రాలేదని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పదివేల జీతాలను అమలు చేసి కనీస వేతనాలతో నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ 9 వేలతో పెన్షన్, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, డ్రెస్ కోడ్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమస్యలు పరిష్కరించకుంటే జరగబోయే పరిణామాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో సంతోష, బాలమణి, బాలవ్వ, మల్లవ్వ, వరలక్ష్మి, పోచవ్వ, లక్ష్మి నరసవ్వ, రేణుక, సుగుణ, సుశీల, ముత్తవ్వ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### - పూర్వ కార్యదర్శి గోవర్ధన్ పిలుపు



**యైటింక్లయిన్ కాలనీ. :** ఈ 17 న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పెద్దపల్లి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, పార్టీ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ కార్యకర్తలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉదయం స్తానిక పార్టీ కార్యాలయంలో పార్టీ కమాన్ పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం అధ్యక్షతన జరిగిన కమాన్ పూర్ మండల స్తాయి ముఖ్య కార్యకర్తల సమేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ మహా సభలు నిర్వహించి, తద్వారా నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని, భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 17 న జరిగే జిల్లా మహాసభల్లో, అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన మండల స్తాయి కార్యకర్తలను కోరారు. ఈ మహాసభలకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరౌతారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియూసి నాయకులు ఎల్.ప్రకాష్, బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, సీనియర్ నాయకులు కొండ్ర సత్యనారాయణ, కొంకటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నుస్తులాపూర్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తిమ్మాపూర్, జూలై 13,:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1995-96 సంవత్సరం విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యాబుద్ధులు నేర్పిన గణిత ఉపాధ్యాయులు కె.మాదవరెడ్డి హజరవగా విద్యార్థులు శాలువాతో సన్మానించి గురుపూజతో గురుదక్షిణ అందించారు.ఆనాటి చదువులు ఉపాధి కల్పించకపోయినా సంస్కారాన్ని నేర్పాయని పేర్కొంటూ ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రతీ ఏటా నిర్వహించేలా సహకరించుకోవాలని విద్యార్థులు నిర్ణయించుకుని విద్యార్థులకు మెమెంటోలను అందించారు.ఎం.ఏ మతీన్, అనంతోజు శ్రీకాంత్, జ్యోతి,సుగుర్తి. జగదీశ్వరాచారి, షఫీయొద్దీన్, ఎల్. కుమార్, రాజమల్లు, అంజని, రాజ్ కిరణ్, సదానందం తో పాటు 50 పూర్వ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అబాకస్ ఆధ్వర్యంలో "విత్తన బంతుల" తయారీ



**యైటింక్లయిన్ కాలనీ. :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా, ఆదివారం కాలనీ లోని మంజు అబాకస్ అకాడమీ చిన్నారులు విత్తన బంతులు తయారు చేశారు. "సేవ్ నేచర్, సేవ్ ఫ్యూచర్" అనే నినాదంతో వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకుని, స్తానిక మంజు అబాకస్ అకాడమీ (స్వచ్ఛంద సంస్థ) ఆధ్వర్యంలో విద్యార్థులు ఈ విత్తన బంతుల తయారీ చేపట్టారు. జామ, సపోటా, నారింజ, వంటి పశుపక్షాదులకు ఉపయోగపడే విధంగా ఈ విత్తన బంతులను తయారు చేయడం జరిగిందని అబాకస్ అకాడమీ నిర్వాహకురాలు మంజు తెలిపారు. ఈ విత్తన బంతులను సింగరేణి యాజమాన్యం సహకారంతో ఓపెన్ కాస్ట్ గనుల్లోని ఓబీ (మట్టి) డంపింగ్ యార్డుల్లో వేయడం జరుగుతుందని, ఆమె తెలిపారు.

## కార్మికుల సంక్షేమ పథకాల అమలులో జాప్యం



**పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెద్దపల్లిలో అర్హులకు చేరడం లేదని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి సహాయ కార్మిక అధికారి తీరు వల్ల కార్మికులకు ప్రమాద మరణ ప్రయోజనం,సాధారణ మరణ ప్రయోజనం,పెళ్లి కానుక,ప్రసూతి ప్రయోజనం వంటివి అందడం లేదని ఆయన ఆరోపించారు.గతంలో ఆన్‌లైన్ ప్రక్రియ నిలిచిపోయినా,మంథని,గోదావరిఖని ఏఎల్ఓలు తిరిగి ప్రారంభించి పెండింగ్ వివరాలను బోర్డుకు పంపగా,పెద్దపల్లి ఏఎల్ఓ హేమలత మాత్రం నిర్లక్ష్యం వహించారని కైలాసం మండిపడ్డారు. లేబర్ కార్డుల జారీలోనూ,ఇతర పథకాల అమలులోనూ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రశ్నించే వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారని ఆరోపించారు.కార్మికులకు న్యాయం జరగాలంటే పెద్దపల్లి ఏఎల్ఓ హేమలతను తక్షణమే బదిలీ చేయాలని కైలాసం డిమాండ్ చేశారు.డిమాండ్లు నెరవేరకపోతే నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కండే కరుణాకర్,రాజారామ్ లు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ◆ బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు

**పెద్దపల్లి ప్రతినిధి** పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలను చల్లగా చూస్తూ కోరిన కోరికలను నెరవేర్చాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు పెద్దమ్మ తల్లిని కోరారు. పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ పెద్దమ్మ నగర్ లో వద్ద గల పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం రోజున బోనాల మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య కార్మిక శాఖ చైర్మన్ కోలిపాక నర్సయ్య, మాజీ కౌన్సిలర్ భూతాగడ్డ సంపత్ ఎమ్మెల్యే గారిని గజమాలలు, శాలువాతో సత్కరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల క్షేమం శాంతి సుభిక్షం దీవెనలు ఉండాలని కోరారు . తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై అమ్మవారి అనుగ్రహం నిరంతరం ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.



నియోజకవర్గ ప్రజలు, పెద్దపల్లి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం సభ్యులు, ముదిరాజ్ కులస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## ◆ చట్టం ఎవరికి చుట్టం కాదు ◆ చట్టం ముందు అందరూ ఒకటే ◆ తప్పు చేస్తే ఎవరైనా శిక్షయే - పుట్ట మధుకార్ అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదం ◆ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల. తిరుపతి యాదవ్






**రామగిరి, జూలై 13 :-** చట్టం ఎవరికి చుట్టం కాదు విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించి నందుకే పూదరిసత్యనారాయణ గౌడ్ ను అరెస్టు చేశారని దానిని పుట్ట మధు నీ రాజకీయ ఉనికి కోసం మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబులపై తప్పు ఆరోపణ చేస్తే ఇకపై సహించేది లేదని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు పై బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధుకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై రామగిరి మండల కాంగ్రెస్ తీవ్రంగా ఖాడించారు. శనివారం రామగిరి మండలంలోని శ్రీపాద ఐఎన్టీయూసి భవన్‌లో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొద్ద బాపున్న ఆధ్వర్యంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పత్రికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ఇటీవల రామగిరి మండలంలోని నాగపెల్లి గ్రామంలో చోటు చేసుకున్న ప్రేమవివాహ జంట ఘటనలో బీఆర్ఎస్ నాయకుడు పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన విషయాన్ని రాజకీయంగా వాడుకుంటూ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులపై నిందలు వేయడాన్ని ఆయన ఖండించారు. చట్టాలు ఎవరికి చుట్టాలు కావాని భారత రాజ్యాంగం ప్రకారం చట్టం తన పని తను చేసుకు పోతుందని విధి నిర్వహణలో ఉన్న పోలీసు వారిపై దురుసుగా ప్రవర్తించిన టిఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్ ను చట్ట ప్రకారం అదుపులోకి తీసుకుని మంథని కోర్ట్ జడ్జి ముందు హాజరపరిచారని అన్నారు. ఈ అవకాశాన్ని రాజకీయంగా ప్రజల్లో ఉనికి కోల్పోతున్న పుట్ట మధు ప్రెస్ మీట్ లు పెట్టి తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలకు కాంగ్రెస్ పార్టీ బోర్డు పెడతానని చెప్పడం ఆయన మాటల్లోనే ఆయన ఇంత విజ్ఞానవంతుడో ప్రజలకు అర్థమవుతుందని గతంలో ఇదే మాదిరిగా ఎస్పై కి కాంగ్రెస్ కండువా కప్పి జైలుకు వెళ్లిన పుట్ట మధు గతాన్ని గుర్తు చేసుకోవాలని హితువు పలికారు. శ్రీధర్ బాబు నాయకత్వం లేకుండా మీ రాజకీయ జీవితం నిలదొక్కుకోలేకపోతుంది. ఆయన పేరును జపించకపోతే మీ పబ్బం గడవదన్న విషయం మీకే తెలుసు అంటూ తిరుపతి యాదవ్ ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతం నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మా నాయకుని పై ప్రత్యేకగా విమర్శించడం సరికాదన్నారు. నాయకుడంటే ప్రజా సమస్యలపై అభివృద్ధిపై ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుని ఈ ప్రాంతం నుండి ప్రజల ఓట్లతో ఎన్నుకోబడ్డ ప్రజా నాయకుడిపై విమర్శలు చేస్తే ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబు పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లపై అసత్యపు ఆరోపణలు చేస్తే దానికి సమాధానం రెట్టింపులో ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొద్ద బాపన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, రామగిరి మండలం మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఉమ్మడి కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, సెంటనరీ కాలనీ మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, నాగపెల్లి మాజీ సర్పంచ్ ఎల్లే రామమూర్తి, నాగపెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోషం, లద్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తొగరి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రామ్, దేవుని శ్రీనివాస్, లక్కార్తి మల్లయ్య, బివి స్వామి గౌడ్, మడ్డి రాజకుమార్, పుల్లెల కొమురయ్య, బంకు మల్లేష్, సందుల కుమార్, చంద్రశేఖర్, తీగల సది, పొన్నం తిరుపతి, సట్ల రాజకుమార్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ బ్రోచర్ ఆవిష్కరణ



**కరీంనగర్ ప్రతినిధి జూలై 13:** రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ పోటీల బ్రోచర్ ని అల్ స్టైల్ కుంఫు యూనిటీ అఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నేరెళ్ల శ్రీధర్ గౌడ్, బొడ్డు రాజమల్లు ఆదివారం రోజున ఆవిష్కరించారు. వాగ్దేవి డిగ్రీ, పి జి కళాశాల లో షావోలిన్ కుంగ్ ఫు బ్రూస్ మార్టియల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఇంస్ట్రక్టర్ ఎలగందుల శ్రీనివాస్ నిర్వహించే 3వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు సంబంధించిన బ్రోచర్ ని అల్ స్టైల్ కుంఫు యూనిటీ అఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నేరెళ్ల శ్రీధర్ గౌడ్, బొడ్డు రాజమల్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమములో యూనిటీ సంఘ సభ్యులు సీనియర్ సలహాదారులు సదానందం, యాదగిరి వాడ్నలా శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొయిన్, కె శేఖర్ సంయుక్త కార్యదర్శి కస్తూరి ప్రవీణ్ మిగితా సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు..

# తీన్మార్ మల్లన్నపై దాడీ అమానుష చర్య సంపతి ఉదయ్ కుమార్



**గన్నేరువరం:** హైదరాబాద్ మేడిపల్లిలోని క్యూ న్యూస్ కార్యాలయంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనుచరులు దాడికి పాల్పడడంఅమానుషమంటూ కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మాదాపూర్ కు చెందిన రాష్ట్ర యువజన నాయకుడు సంగతి ఉదయ్ కుమార్ ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆదివారం ఉదయం సుమారు 50 మంది 'తెలంగాణ జాగృతి' కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయంలోకి అక్రమంగా ప్రవేశించి ఫర్నిచర్, కంప్యూటర్లను ధ్వంసం చేయడంతో పాటు మల్లన్నను గాయపరచడం జాగృతి కార్యకర్తల పిరికితనానికి నిదర్శనమని, ఏ సమస్యనైనా చర్చలతో సాధించుకుని రాజకీయంగా పోరాడాలని హితవు పలికారు. బిసిల సమస్యలపై అండగా నిలుస్తూ తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటాన్ని అడ్డుకోవాలనే కుట్రలతో దాడులకు పాల్పడ్డారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న ఉద్యమాలను ఎవరూ ఆపలేరని మరింత ఉత్సాహంతో మల్లన్న ముందుకు వెళ్తాడని ఆశాభావాన్ని ప్రకటన ద్వారా తెలిపారు.

# దేవంపల్లి గురుకులలో తల్లిదండ్రుల కమిటీ నూతన ఎన్నిక






**మానకొండూర్, జూలై 13,:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం ఆద్వర్యంలో తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు తరగతుల వారీగా విద్యార్థుల తల్లిదండ్రులతో పిల్లల విద్యా పురోగతి ప్రతిభా ప్రమాణాలపై చర్చించినా నంతరం తల్లిదండ్రుల నూతన కమిటీకి ఎన్నికను నిర్వహించారు.కమిటీ చైర్మన్ గా బి.బాబు, వైస్ చైర్మన్లుగా ఆర్.అంజయ్య, జి.మమత, ట్రెజరర్లుగా పి.సత్తీష్ కుమార్, కె.రమాదేవి ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.సృజన, ఎం.శ్రీవాణి, కె.సరిత, ఎస్.రజిత, ఏ.శ్రీనివాస్, కె.గోపాల్, ఎం.సారయ్య, ఎం.సంపత్‌లు ఎన్నిక కాగా నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నికకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కమిటీ సజావుగా సాగేందుకు ప్రిన్సిపాల్, సిబ్బందికి తమ పూర్తి సహాయ,సహకారాలు అందిస్తామని తల్లిదండ్రులు హామీ ఇచ్చారు.

# గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుకి ఘన సన్మానం





**జమ్మికుంట జూలై 13 :** సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఎంపిక కావడం పట్ల జమ్మికుంట పట్టణంలోని చాణిక్య మరియు విస్డం కళాశాల యజమాన్యం శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా విద్యాసంస్థల యజమాని దెబ్బట రవీందర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించడంలో పాటు గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అధికారులు స్పందించి సత్వర చర్యలు అందించేలా కృషి చేస్తున్న గండి రంజిత్ కుమార్ గౌడ్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో విస్ డం కళాశాల ప్రిన్సిపల్ విజేందర్ రెడ్డి తో పాటు ప్రభాకర్ మల్లారెడ్డి రవీందర్ శ్రీనివాస్ సదానందం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**రామగిరి, , జూలై 13:-** మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు రావలసిన సబ్బులు, నూనెలు, చెప్పులు, దుస్తులు కొన్ని సంవత్సరాలు పెండింగ్లో ఉన్నాయని అనేక సంవత్సరాలుగా ఎన్.ఎం.ఆర్ కార్మికులు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని వీరిని మున్సిపాలిటీ కాంటాక్ట్ కార్మికులతో సమానంగా కాంటాక్ట్ పద్ధతిలో విలీనం చేయాలని ఇంకా ఇతర సమస్యలను పరిష్కరించాలని జూలై 19న మంథని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీని అమలు చేసి మున్సిపల్ కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనిమిది గంటల పని దినాలను 10 గంటల పని దినాలుగా మార్చిన జీవో నెంబర్ 252 ను ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్ల సాధన కోసం జూలై 23న హైదరాబాదులోని మున్సిపల్ సిఎండి కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సింగారపు గట్టయ్య, చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, జంపయ్య, సమ్మయ్య, భాగ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు





**కరీంనగర్ ప్రతినిధి, జులై 13:** కరీంనగర్ జిల్లాలో బోనాల సందడి నెలకొన్నది. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు అలరించాయి. మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రదక్షిణలు చేసి ఒడిబియ్యంతోపాటు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నరు.. ఈ సందర్భంగా జై హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పింగిలి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహిళలంతా బోనాలతో తరలివచ్చి పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకొని, నైవేద్యాలతో పాటు బోనాలను సమర్పించుకున్నారు. గ్రామంలో వర్షాలు బాగా కురిసి,పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకుంటున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, యాదవ కులస్తులు, గౌడ కులస్తులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## క్యూ న్యూస్, తీన్మార్ మల్లన్నపై దాడి పై ముఖ్యమంత్రి స్పందించాలి..

### - రాజ్‌కుమార్ కురుమ డిమాండ్




**హుజూరాబాద్, జులై 13** పీర్జాదిగూడలోని క్యూ న్యూస్ కార్యాలయంపై, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆది వారం జరిగిన దాడిని హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజ్‌కుమార్ కురుమ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు బాధాకరమని, వీటిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన అన్నారు. ప్రజల పక్షాన నిలబడే క్యూ న్యూస్ ఛానెల్‌కు అందరూ అండగా ఉండాలని తీన్మార్ మల్లన్న టీం హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజ్‌కుమార్ కురుమ కోరారు. ఈ దాడిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హోం శాఖ మంత్రి తక్షణమే స్పందించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు అండగా నిలవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రాజ్‌కుమార్ కురుమ స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి జీవితాంతం జైల్లో బంధించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ దాడికి ప్రేరేపించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలని రాజ్‌కుమార్ కురుమ డిమాండ్ చేశారు. ఈ దాడి ఘటనలో క్యూ న్యూస్‌కు తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన బాధితులు కూడా గాయపడినట్లు తెలిసిందని, గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి, వారిని పరామర్శించాలని రాజ్‌కుమార్ కురుమ ప్రభుత్వాన్ని కోరారు. ఇకముందు రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజ్‌కుమార్ కురుమ డిమాండ్ చేశారు.

## జూలై 19న మంథనిలో బాబా తాజుద్దీన్ ఉరుసు గంధం మహోత్సవము



**రామగిరి,జూలై 13:** శ్రీశ్రీశ్రీ సయ్యద్ మహమ్మద్ బాబా తాజుద్దీన్ రహమతుల్లా అలే నాగ్ పూర్ 103వ ఉరుసు గంధం మహోత్సవము మంథని పట్టణంలో ఈనెల 19న శనివారం నిర్వహిస్తున్నట్లు బాబా తాజుద్దీన్ సేవా సమితి ఫౌండర్ ఎస్ఎం అజార్ అలీ ఖాద్రి బాబా, ప్రెసిడెంట్ బుద్ధర్తి శ్రీనివాస్ కమీటి సభ్యులు తెలిపారు. గంధం చాదర్ ఫాతిహా ఉదయం 10 గంటలకు గౌస్పక్ చిల్లా షెరఫ్ (పిరిల్ల జెండ) లైనగడ్డ లో ప్రారంభం అవుతుందన్నారు. ఆదివారం మంథని పట్టణంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నము 1:30 ని?లకు గాంధీచౌక్ లో అన్నదాన కార్యక్రమం ఉంటుందని, గంధం ఊరేగింపు సాయంత్రం 6 గంటలకు లకు గాంధిచౌక్ నుండి ఊరేగింపు తో మంథని బస్సు డిపో వరకు ప్రయాణం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హజ్రత్ సోఫీ ఎస్ ఎమ్ ఇబ్రహీం హుస్సేని ఉర్స్ అస్రర్ ఉల్ల శత్తారిఉల్ ఖాద్రి మంచిర్యాల, హఫీజ్ ఖారి హజ్రత్ మౌలానా అల్లాం సహబ్ ఖతీబ్ ఇమామ్ జమ మసీదు మంథని లు పాల్గొంటున్నారన్నారు. ఈ గంధం కార్యక్రమము లో భక్తులందరూ పాల్గొని బాబా తాజుద్దీన్ దీవేనలు, ఆశీశ్సులు అందుకోవాలని బాబా తాజుద్దీన్ సేవా సమితి ఫౌండర్ ఎస్ఎం అజార్ అలీ ఖాద్రి బాబా, ప్రెసిడెంట్ బుద్ధర్తి శ్రీనివాస్ కమీటి సభ్యులు కోరారు.

## ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడిని పరామర్శించిన గంట రాములు యాదవ్



**(హైదరాబాద్ ) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు శ్రీరాముల కొమురయ్య ఏ ఈనాడు కొమురన్న కుటుంబాన్ని ఓదెల మండల తాజా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ ఈ రోజున పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం శానగొండ గ్రామానికి చెందిన కొమురయ్య తల్లి కీర్తిశేషులు శ్రీరాముల మొండెమ్మ అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న గంట రాములు యాదవ్ ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానగోండ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగు రాజు గౌడ్, జీల రాజు యాదవ్, జొంగోని వెంకటేష్, దుంగరి సురేష్, మహేష్, బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి సామాజిక వర్గ సమావేశానికి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలి

## • కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ధర్మపురి, జులై 13, :** బిసి సామాజిక వర్గ సమావేశానికి బిసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ధర్మపురిలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ బీసీ సామాజికవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కులగణన చాలా పకడ్బందీగా చేయడం జరిగిందని, ఇది దేశానికే ఉత్తమ నమూనా అని దిన్ని హర్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసే విధంగా ఈ నెల17 వ గురువారం రోజు ధర్మపురిలోని స్థానిక %టాన% గార్డెన్స్లో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. ఈ సమావేశంలో నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న బిసి సామాజిక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు రాములు గౌడ్, భీమా సంతోష్, బుగ్గారం మండల అధ్యక్షులు సుభాష్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజేష్, టౌన్ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, కాసర్ల ప్రవీణ్ గౌడ్, మురళి గౌడ్, ఎక్స్ ఎం.పి.టి.సి. కడారి తిరుపతి, పూసల తిరుపతి, పురం శెట్టి వెంకటేష్, బుగ్గారం మండల యూత్ ప్రెసిడెంట్ గౌతమ్, మండల బీసీ సంఘ అధ్యక్షులు నిరటి రాజ్ కుమార్, ఎక్స్ ఎం.పి.టి.సి. కుంట సుధాకర్, సిపతి సత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన భాగవత సప్తాహం

## • ఆధ్యాత్మికతనే ఆలంబనగా అలరించిన ఆనందం







**రామగిరి, జూలై 13:-** మంథని పట్టణంలోని వీధిలో గల స్వర్గీయ మహావాది సరోజినీ-దేవి నరసయ్య ల స్వగృహంలో వారి కుమారులు మహావాది సుధీర్, సతీష్ కుమార్, విజయ్ కుమార్ లు వారి మాతృమూర్తి సంవత్సరీకమును పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీ భాగవత సప్తహ జ్ఞాన యజ్ఞం ఆదివారం ఘనంగా ముగిసింది. పురాణ శిరోమణి బ్రహ్మశ్రీ మారుపాక సత్యనారాయణ ప్రవచనం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. అలాగే బ్రహ్మశ్రీ కొల్లారపు వెంకటరాజం భాగవత పారాయణం చేశారు. ఎనిమ్మిది రోజులపాటు నిర్వహించిన ఈ దైవిక కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వాడలకు చెందిన భక్తులు ఎనిమ్మిది రోజులపాటు హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని మహావాది సుధీర్ తెలిపారు. ఎనిమ్మిది రోజులపాటు ఈ కార్యక్రమం సందర్భంగా వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అల్పాహారం, సాయంత్రం భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే చివరి రోజు అయిన ఆదివారం రోజున మహా అన్నదాన కార్యక్రమం సహస్ర ప్రభోజనంలో పట్టణ ప్రజలందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుక్మిణి శ్రీకృష్ణ కళ్యాణం వేడుకలు వేదమూర్తులైన రామడుగు శ్రీరాములు, దుద్దిళ్ళ మారుతి, అవధానుల కిషోర్, పెండ్యాల సురేష్, మారుపాక చందు, గొలుగుల చంద్రశేఖర్ శాస్త్రృత్తంగా జరిపించారు. అనంతరం సాయంత్రం పట్టణ పురవీధుల గుండా భాగవతం గ్రంథమును నిర్వాహకులు తల మీద పెట్టుకొని ఊరేగించారు. మహిళా భక్తులు కోలాటం, భక్తి పాటలతో అలరించారు. శ్రీ దత్తాత్రేయ ఆలయం వరకు కొనసాగిన ఈ కార్యక్రమం అనంతరం స్వామివారిని ఘనంగా సత్కరించి సాగనంపారు.

## డా. బి. ఆర్.అంబెడ్కర్ స్మరణలో పాల్గొన్న టి డబ్ల్యు జె ఎఫ్ కార్యవర్గ సభ్యులు

• రాజ్యాంగ నిర్మాత ను స్మరించుకోవడం మా అదృష్టం • జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు ద్యావర సంజీవరాజు, మేనేని రవిందర్ రావు • ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించిన జిల్లా కో- ఆర్డినేటర్ నల్ల శ్యామ్..



**జగిత్యాల, ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈ రోజు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణం పాల్గొని అంబేద్కర్ కు పూల మాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవిందర్ రావు మాట్లాడు తూ,ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. డా బాబాసాహెబ్ అంబేద్కర్ భూమిని జాతీయం చేయాలి అని చెప్పారనీ, అందరికి ఓటు హక్కు కల్పించిన, ఆనాటి కులాల సమాజంలో మహిళలకు స్వతంత్ర హక్కుల ప్రదాత అని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త, కార్మిక హక్కుల ప్రధాత ఇలా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ లేకుండా మనిషికి స్వేచ్ఛ జీవిగా బ్రతికేవారు కాదన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి పరిమితం కాదని, భారత దేశం లో ఉన్న సబండ వర్గాలకి చెందిన వారు. డా.బాబాసాహెబ్ తప్ప భారత దేశానికి ఏ ఒకరు కూడా ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాని రచించలేకపోయేవారన్నారు. ప్రపంచ మేధావి అయినా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 18 డిగ్రీలు చదివి, ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలు చదివి మన భారతదేశా పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగాని లింకించడం వల్లనే ఈరోజు భారత దేశం సస్యశ్యామలంగా ఉంది అని కొనియాడారు. ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు మాట్లాడుతూ,డా. బాబాసాహెబ్ అంబెద్కర్ పీపుల్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి నేటికీ 80 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఆ సంస్థ ముఖ్య ఉదేశ్యం తెలియజేసారు. 1945న పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించాడు. 'పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ యొక్క లక్ష్యం కేవలం విద్యను ఇవ్వడమే కాదు, మేధో, నైతిక , సామాజిక ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించే పద్ధతి. నేడు పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ మహారాష్ట్రలోని ప్రీమియర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఒకటి, నాణ్యమైన విద్యను అందించే సేవను అందించడానికి కట్టుబడి ఉంది. సమాజం పట్ల తన నిబద్ధతను కొనసాగించడానికి విద్య, శిక్షణ, పరిశోధనల ద్వారా గ్రామీణ ప్రజానీకానికి సామాజిక పరివర్తన మరియు అభ్యున్నతి కోసం సమాజం తన దృక్పథంతో పనిచేస్తోంది, అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేస్తుంది, తద్వారా వారు వారి కలలను వాస్తవంలోకి మార్చగలరు. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ టీమ్ స్పిరిట్తో, అంకితభావంతో, చిత్తశుద్ధితో, ఉత్సాహంతో మనల్ని, సమాజాన్ని మొత్తంగా నిర్మించుకోవడానికి అధిక అర్హత కలిగిన అధ్యాపకుల బృందం సహాయంతో పని చేస్తోంది. పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అవసరమైన దానికంటే ఎక్కువ ఇవ్వడం, నిర్వచించిన నిబంధనలకు మించి రాణించడం, అన్ని అంచనాలకు మించి విజయం సాధించడంపై నమ్మకం ఉంచుతుంది. జీవితకాలంలో మేధో వికాసాన్ని కొనసాగించడానికి, మారుతున్న సమాజ అవసరాలకు దోహదపడేలా విద్య శిక్షణ సాధనాలను విద్యార్థులు అందించారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ 12 విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలను నడుపుతోంది, వీటిలో 6 ముంబై విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నాయి, 5 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాత్వాడా విశ్వవిద్యాల యానికి ఒకటి పూణే విశ్వవిద్యాల యానికి విశ్వవిద్యాలయ విద్యను అందిస్తున్నాయి. 30,000 మంది విద్యార్థులు వీరిలో 15 వేలకు పైగా అండర్ ప్రివిజెడ్ తరగతులకు చెందినవారు. ఇవి కాకుండా, సొసైటీ అనేక ఉన్నత పాఠశాలలు, డిప్లొమా ఇన్స్టిట్యూట్స్ మరియు హాస్టళ్ళను నడుపుతుంది. సాధారణంగా పేద ప్రజలకు విద్యను అందించడానికి ముఖ్యంగా భారతీయ జనాభాలోని ఎస్సీ, ఎస్టీ ఓబిసి బలహీనమైన వర్గాలకు సొసైటీ ఒక శక్తివంతమైన మర్రి చెట్టులా వ్యాపించింది, అనేక రకాల విద్యాసంస్థలు దాని లో ఉన్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్ల శ్యామ్, ద్యావర సంజీవరాజు, మేనేని రవిందర్ రావు, రాగం రమేష్, రేణికుంట శ్రీనివాస్, నక్క విజయ్,పిప్పరి శ్రీనివాస్, కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణకుమార్, దూడ జీవన్, మాకు రాజలింగం, ఆనంతుల కాంతారావు, ఖాజా నాయిమోద్దీన్, చుక్క జనార్ధన్, మాణిక్యం గంగాధర్, ఎస్.ప్రవీణ్, తక్కళ్ళ దేవయ్య ఎడిటర్, పులి నర్సయ్యా, బయ్యా శాంతయ్య, బత్తుల రాజేందర్, జవ్వాజి శంకరయ్య, మద్దెల ఆనందరాజు, పల్లె రవి,కమలాకర్, లక్ష్మీరాజాం సంకె మహేష్, దాసరి లచ్చన్న, బొల్లం ప్రభాకర్, తూమ్ వెంకటేష్, బొట్ల విజయ్ రతన్, తోట జగన్, నర్ర రాజేందర్ లు పాల్గొన్నారు..

# సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**- సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డా. చంటి ముదిరాజ్**





**శామీర్ పేట, జులై 13** : సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కమిటీ ముఖ్య ఉద్దేశమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డా. చంటి ముదిరాజ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా మండల కేంద్రం శామీర్ పేటలోని బృంధావన్ ఇన్ హాలులో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మేడ్చల్ జిల్లా కార్యాచరణ సదస్సు జరిగింది. మేడ్చల్ జిల్లా కన్వీనర్ పి.రామకృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు డా.చంటి ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అనేది సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడానికి, పౌరులకు సమాచారాన్ని పొందే హక్కును ఉపయోగించడంలో సహాయపడటానికి ఏర్పడిన ఒక కమిటీ అని తెలిపారు. ఈ కమిటీ, చట్టం గురించి అవగాహన కల్పించడం, దరఖాస్తులను దాఖలు చేయడంలో సహాయం చేయడం, సమాచార హక్కు చట్టం కింద అభ్యర్థించిన సమాచారాన్ని పొందేందుకు ప్రజలకు మద్దతు ఇవ్వడం వంటి పనులు చేస్తుందని అన్నారు. సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులను దాఖలు చేయడంలో ప్రజలకు సహాయం చేయడం. సమాచారం కోసం చేసిన అభ్యర్థనలను సమర్థవంతంగా పరిష్కరించడానికి, ప్రజలకు సమాచారాన్ని పొందేందుకు మద్దతు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి, పర్యవేక్షించడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తుందని, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడానికి సహాయపడుతుందని అన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ, అవినీతిని అరికట్టడంలో సహాయపడుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. దిలీప్ రావ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టెకోల గోపీనాథ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కె. అశోక్, అధికార ప్రతినిధి ఎ.నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.నరేందర్, ప్రధాన కార్యదర్శి బి. వెంకటేష్ గౌడ్, జిల్లా ఇన్చార్జి డి.భాస్కర్ నాయక్, సెక్రటరి మధు, ప్రధాన కార్యదర్శి రఘుపతి, ఉపాధ్యక్షులు వి.జంగయ్య, వి.నవీన్, బి.వినోద్, కో-కన్వీనర్ ఎం.వెంకటేశం, మేడిపల్లి మండల అధ్యక్షుడు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం..

- **సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి**
- **మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు**
- **ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్**





**ఇల్లందకుంట జులై 13 :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సూచించారు. ఆదివారం సాయంత్రం సిరిసేడు లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. వాట్సాప్ లో వచ్చే లింకులు ప్రెస్ చేయొద్దని దానితో బ్యాంకులో ఉన్న డబ్బులు కట్ అవుతుందని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్ వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.. యువత జలసాలకు అలవాటు పడి డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు గమనిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఒకసారి గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడితే బంధుమిత్రుల ద్వారా అప్పులు చేస్తూ చివరికి లోన్ ఆప్స్ ద్వారా అప్పులు చేసి, బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పెట్టుబడి పెట్టి డబ్బులు రాక చివరికి చేసిన అప్పులు చెల్లింపు చేయలేక లోన్ అప్ నిర్వాహకులు పెట్టే టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. మైనర్లకి వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని ఎవరైనా తల్లిదండ్రుల ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి పెద్ద పీట

**◆ గత ప్రభుత్వం పని తీరుకు ప్రజలు బుద్ధి చెప్పారు ◆ ఈ ప్రభుత్వం ప్రజల్ని కళ్లల్లో పెట్టుకుని చూసుకుంటుంది ◆ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ◆ మీ ఎమ్మెల్యే గడ్డోడు మీ బిడ్డలా చూసుకోండి మీకోసం ఏదైనా చేస్తాడు ◆ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**





**లక్షెట్టిపేట, జూలై 13, :** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ-మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, కనీస వేతన బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటు, నవీకరణ కార్యక్రమాలను చేపట్టిందని, ఇందులో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలో 8 కోట్ల 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధి, 1 కోటి రూపాయల సింగరేణి నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచి నూతన మెనూ ఖచ్చితంగా అమలు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల నియామకం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చేయూతనిస్తూ దండేపల్లి మండలం అందుగులపేట (వెల్గనూర్) గ్రామంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 3 కోట్ల రూపాయల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, 90 శాతం బ్యాంకు రుణం, 10 శాతం గ్రామ సంఘాల వాటాతో రోజుకు సుమారు 4 వేల 500 నుండి 5 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి జరిగి సంవత్సరానికి దాదాపు 51 లక్షల రూపాయల రాబడి వస్తుందని తెలిపారు. నర్సింగాపూర్ గ్రామంలో 1 కోటి 63 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. నిధులతో 2/200 కి.మీ. నుండి 3/100 కి. మీ. కొరకు 900 మీటర్ల మేర సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 80 లక్షల రూపాయల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 4 గ్రామపంచాయతీ భవనాలు, 48 లక్షల రూపాయలతో 4 అంగన్వాడి భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో 1 కోటి రూపాయలతో ఎస్.సి.ఎస్.డి.ఎఫ్. క్రింద సి. సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం చిన్న గోపాల్ పూర్, ర్యాలీ గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల రూపాయల ఎస్.టి.ఎస్.డి.ఎఫ్., ఎస్.సి.ఎస్.డి.ఎఫ్ నిధులతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేంపల్లి, పోచంపహాడ్ శివారులలో 276 ఎకరాల 9 గుంటల భూమి విస్తీర్ణంలో 30 కోట్ల రపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో ఐ. టి./ ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా ఆర్థిక అభివృద్ధి కోసం సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని, మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆర్. టి. సి. బస్సులు నడిపించేందుకు 600 బస్సుల ప్రతిపాదనలో 150 బస్సులను ఇవ్వడం జరిగిందని, త్వరలో 450 బస్సులను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, పాల డైరీ, పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి భవనాల ఏర్పాటు, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా 70 లక్షల రైతు కుటుంబాలకు రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి సహాయం అందించడం జరిగిందని, 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు పంట నష్టపరిహారం అందించడం జరిగిందని తెలిపారు. 29 లక్షల పంప్ సెట్లను 17 వేల కట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందించడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. పేదింటి ఆడపిల్లల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా డబ్బులు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి మొదలు పెడతామని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా 6 లక్షల 70 వేల ఎకరాలకు సోలార్ పంపుసెట్లను అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలను ప్రారంభించడం జరిగిందని, ప్రారంభించిన అతి తక్కువ కాలంలో విద్యార్థుల సంఖ్య రెట్టింపు అయిందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కొరకు హాజీపూర్ మండలం వేంపల్లి లో భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయబడి పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. జిల్లాలోని 863 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 80 కోట్ల రూపాయల చెక్కులు అందజేశారు. 8 మంది ప్రమాద బీమా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. రుణ బీమా సంబంధించి 73 లక్షల 37 వేల రూపాయలను 83 మంది సభ్యులకు అందజేశారు. వడ్డీ లేని రుణాలు 8 వేల 750 మందికి 17 కోట్ల 78 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామ శివారులో 212 ఎకరాలలో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇండస్ట్రియల్ పార్క్, ఆటోనగర్ ఏర్పాటు కొరకు భూమి పూజ నిర్వహించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ద్వారా రాబోయే రోజులలో 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని, పెద్ద మొత్తంలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని తెలిపారు. అటవీ శాఖ సంబంధించిన నూతన వాహనాలను ప్రారంభించి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





# సింగరేణి ఓసీపీ.3 లో ప్రమాదం కార్మికునికి గాయాలు





**యైటింక్లయిన్ కాలనీ. :** సింగరేణి రామగుండం ఓసిపి.త్రీ ప్రాజెక్టులో ఆదివారం జరిగిన ఒక ప్రమాదంలో, గుట్ట శ్రావణ్ కుమార్ అనే జనరల్ మజ్దూర్ కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక కార్మికులు తెలిపిన వివరాల ప్రకరం.. రెండవ షిఫ్ట్ లో విధులకు హాజరైన శ్రావణ్ కుమార్ పార్కింగ్ లో ఉన్న డిజిల్ బోజర్ వాహనాన్ని కింద కూర్చుని తనిఖీ చేస్తుండగా అకస్మాత్తుగా బ్రేకులు ఫెయిల్ అయి వాహనం ముందుకు రావడంతో, వాహనం తనిఖీ చేస్తున్న శ్రవణ్ కుమార్ ప్రాణాప్రాయం నుంచి తప్పించుకున్నప్పటికీ, తీవ్రంగా గాయపడ్డాడు. కాగా గాయపడిన శ్రవణ్ కుమార్ ను తోటి కార్మికుల సహకారంతో సంబంధిత అధికారులు వెంటనే గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) నాయకుల వత్తిడి మేరకు, ఆసుపత్రి వర్గాలు తాత్కాలిక చికిత్స అందించి, హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, జీవితకాలం ముగిసిన డీజిల్ బోజర్లను వినియోగించడం కారణంగానే నేడు మజ్దూర్ కార్మికుడు శ్రావణ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారని, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఏరియా ఉపాధ్యక్షులు వద్దేపల్లి కుమారస్వామి, కార్యదర్శి గట్టు శ్రీనివాస్, ఇతర నాయకులు ఆరోపించారు. జీవితకాలం ముగిసిన వాహనాలను ఇతర యంత్రాలను ఉత్పత్తి ప్రమాణంలో వినియోగించరాదని అనేకమార్లు సంబంధిత అధికారులకు కోరినప్పటికీ, తమ విన్నపాలను పెడచెవిన పెడుతూ రక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమని దుయ్యబట్టారు. జరిగిన ప్రమాదానికి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకొని, జీవితకాలం ముగిసిన వాహనాలను, యంత్రాలను ఉత్పత్తి ప్రమాణాల్లో వినియోగించరాదని వారు యాజమాన్యాన్ని కోరుతున్నారు.

# స్పోర్ట్స్

# ఇంగ్లండ్‌ను కూల్చిన సుందర్..
# లార్డ్స్‌లో గెలుపువాకిట టీమిండియా..!



బర్మింగ్‌హమ్‌లో సంచలన విజయంతో సిరీస్ సమం చేసిన భారత జట్టు (%ఛ్ఖుఎ ×అఎఙఖు%) లార్డ్స్‌లోనూ గెలుపు వాకిట నిలిచింది. నాలుగో రోజు బౌలర్ల విజృంభణతో ఇంగ్లండ్ ఆటగాళ్లు డగౌట్‌కు క్యూ కట్టారు. తొలి సెషన్‌లో సిరాజ్(2-31) నిప్పులు చెరిగితే లంచ్ తర్వాత వాషింగ్టన్ సుందర్ (4-22) ఆతిథ్య జట్టు నడ్డివిరిచాడు. డేంజరస్ జో రూట్(40), బెన్ స్టోక్స్(33), జేమీ స్మిత్(8)లను క్లీన్‌బౌల్డ్ చేశాడు. టీ బ్రేక్ అనంతరం జస్ప్రీత్ బుమ్రా(2-38) వికెట్ల వేట కొనసాగించాడు. బషీర్‌ను సుందర్ బౌల్డ్ చేయడంతో రెండో ఇన్నింగ్స్‌లో192కే ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. తొలి రోజు నుంచి ఉత్కంఠగా సాగుతున్న లార్డ్స్ టెస్టులో భారత జట్టు విజయానికి చేరువైంది. పేస్ బౌలర్లు నిప్పులు చెరిగడంతో బజ్ బాల్ ఆటకు బ్రేకిచ్చి.. ఆత్మరక్షణలో పడిపోయిన ఇంగ్లండ్ ఆలౌటయ్యింది. సిరాజ్ పేస్‌కు తొలి సెషన్ ఆరంభంలోనే ఓపెనర్ బెన్ డకెట్(12), ఓలీ పోప్(4)లు పెవిలియన్ చేరారు. జోరు పెంచాలనుకున్న జాక్ క్రాలే(22)ను నితీశ్ బోల్తా కొట్టించాడు. లంచ్‌కు ముందు స్కూప్ షాట్లతో చెలరేగిన హ్యారీ బ్రూక్(23)ను బౌల్డ్ చేసిన ఆకాశ్ దీప్ ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు.



## వన్డేల్లో వేగంగా 2 వేల పరుగులు..

### తొలి న్యూజిలాండ్ బ్యాటర్‌గా మిచెల్ రికార్డు

న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ డారిల్ మిచెల్ రికార్డు సృష్టించాడు. గత కొంతకాలంగా కివీస్ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న అతడు వన్డేల్లో 2 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో నిలకడగా రాణిస్తున్న మిచెల్.. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరిగిన రెండో వన్డేలో 43 పరుగులు చేసి 2 వేల క్లబ్‌లో చేరాడు. తద్వారా ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా ఈ మైలురా యికి చేరిన తొలి కివీస్ బ్యాటర్‌గా గుర్తింపు సాధించాడు. 47వ ఇన్నింగ్స్‌లో మిచెల్ ఈ ఘనతకు చేరువయ్యాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఆండ్రూ జోన్స్ పేరిట ఉంది. అతడు 1991 ఫిబ్రవరిలో 52వ ఇన్నింగ్స్‌లో 2,000 రన్స్ సాధించాడు. 2014లో ఆ జట్టు మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ 54 ఇన్నింగ్స్‌ల్లో 2 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. అంతర్జాతీయంగా చూస్తే.. తక్కువ ఇన్నింగ్స్‌ల్లో 2%ఖ% క్లబ్‌లో చేరిన ఎనిమిదో ఆటగాడిగా మిచెల్ రికార్డు లిఖించాడు. టాప్‌లో శుభ్‌మన్ గిల్.. వన్డే క్రికెట్‌లో వేగంగా 2వేల పరుగులు సాధించిన బ్యాటర్లు చాలామందే ఉన్నారు. అయితే.. ఈ జాబితాలో భారత జట్టు వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో నిలిచాడు. రెండేళ్ల క్రితం సెంచరీల మీద సెంచరీలు బాదిన గిల్ 38 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయికి చేరుకున్నాడు. 40 ఇన్నింగ్స్‌ల్లో 2వేల క్లబ్‌లో చేరిన దక్షిణాఫ్రికా వెటరన్ హాషీమ్ ఆమ్లా రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. పాకిస్థాన్ ఆటగాడు జహీర్ అబ్బాస్, ఇంగ్లండ్ మాజీ సారథి కెవిన్ పీటర్సన్, పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజంలు.. 45 ఇన్నింగ్స్‌ల్లో 2 వేల పరుగులు సాధించారు.



## డోపింగ్ కేసు, తాతయ్య మరణం.. ఏడాదంతా గడ్డు రోజుల్ని దాటి ఛాంపియన్‌గా

పోలాండ్ బ్యూటీ ఇగా స్వియాటెక్ ) గోడకు కొట్టిన బంతిలా తిరిగొచ్చింది. ఏడాదంతా కష్టాల కడలి, గడ్డు రోజులు వెంటాడినా.. సంకల్ప బలంతో రాకెట్ అందుకుంది. వింబుల్డన్(%ఔఙఎఎశ్రీవఎశీఅ%)లో అద్భుతంగా రాణించి మహిళల సింగిల్స్ విజేతగా అవతరించింది స్వియాటెక్. తద్వారా చీకటి తర్వాత వెలుగుదారి ఉంటుందనడానికి తానే ఉదాహరణ అని చాటిందీ చాంపియన్. శనివారం జరిగిన ఏకపక్ష పోరులో అమెరికాకు చెందిన అమందా అమ్నిసిమోవా(%ూఎఖుఅఎఖు ూఎఅఙంఙఅఎశీఖు%)ను చిత్తుగా ఓడించి తొలిసారి టైటిల్‌ను ముద్దాడిందీ టాప్ సీడ్. %వింబుల్డన్ విజేతగా నిలిచిన స్వియాటెక్ ఒక్క ఏడాదిలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. 2024లో డోపింగ్ టెస్టులో పట్టబడిన ఆమె అదృష్టవశాత్తూ నిషేధం నుంచి తప్పించుకుంది. జెట్ ల్యాగ్, నిద్రలేమి నుంచి బయటపడేందుకు తీసుకున్న మందుల కారణంగానే తన శాంపిల్ పాజిటివ్ వచ్చిందని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్యకు వివరణ ఇచ్చింది. అలా బతికిపోయిన స్వియాటెక్ ఆటపై దృష్టిసారించింది. అంతలోనే వాళ్ల తాత మరణించాడు. ఆ బాధ నుంచి తేరుకునేలోపు ర్యాంకింగ్స్‌లో వెనకబడింది టెన్నిస్ స్టార్. పైగా ఏడాదిలో ఒక్క ట్రోఫీ కూడా గెలవలేకపోయింది. అయినా సరే నిరుత్సాహపడలేదు.

## ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో ఇంగ్లండ్‌దే గెలుపు..

### తెలుగమ్మాయికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్

ఇంగ్లండ్ గడ్డపై తొలి టీ20 సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు చివరి మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఓపెనర్ షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో పోరాడినా మిడిలార్డర్ వైఫల్యంతో భారీ స్కోర్ చేయలేకపోయింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో ఓదార్పు విజయం సాధించింది. ఇప్పటికే మూడింటా గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఐదు టీ20ల సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. ఆద్యంతం గొప్పగా రాణించి 10 వికెట్లు తీసిన తెలుగమ్మాయి శ్రీ చరణికి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. నామమాత్రమైన ఐదో టీ20లో భారత మహిళల జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. ఓపెనర్ స్మృతి మంధాన(8) విఫలమైనా.. షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో మెరుపు ఆరంభం ఇచ్చింది. ఆమె జోరుతో భారీ స్కోర్ అందుకోవడం ఖాయమనిపించింది. కానీ, చార్లీ డీన్ టాపార్డర్‌ను కూల్చి పరుగుల వేగాన్ని అడ్డుకుంది. జెమీమా రోడ్రిగ్స్(1), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15), హర్లీన్ డియోల్(4) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగగా.. రీచా ఘోష్(24), రాధా యాదవ్(14 )ల పోరాటంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది టీమిండియా.



## మళ్లీ టెస్టులు ఆడాలని ఉంది.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి..!

ఆస్ట్రేలియా పర్యటనలో సారథిగా చిరస్మరణీయ విజయాలు అందించిన అజింక్యా రహానే (%ూఎఙఅఅఎఖు ఝఘ్రుఅవ%) జట్టుకు దూరమై రెండేళ్లు కావొస్తుంది. అతడు చివరిసారిగా వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో వైట్ జెర్సీ వేసుకున్నాడు. దేశవాళీ టోర్నీలు, ఐపీఎల్‌లో అదిరిపోయే బ్యాటింగ్‌తో చెలరేగుతున్న ఈ మాజీ కెప్టెన్ మరోసారి టెస్టుల్లో ఆడాలనుకుంటున్నాడట. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో తనకు అవకాశం ఇవ్వాలని సెలెక్టర్లను కోరుతున్నాడు రహానే. ఇంగ్లండ్ పర్యటనతో శుభ్‌మన్ గిల్ (%హ్రబఎఖఅ +అశ్రీశ్రీ%) కెప్టెన్‌గా ఎంపికవ్వడంతో పునరాగమనంపై ఆశలు పెంచుకుంటున్నాడు రహానే. తనకు ఒక్క ఛాన్స్ ఇస్తే చాలు సుదీర్ఘ ఫార్మాట్‌లో మెరుపులు మెరిపిస్తానంటున్నాడీ 37 ఏళ్ల క్రికెటర్. ఈమధ్యే స్కై స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నాకు టెస్టు క్రికెట్ ఆడాలని ఉంది. ఇప్పటికీ నాకు సుదీర్ఘ ఫార్మాట్ అంటే చాలా ఇష్టం. అందుకే.. సెలెక్టర్లతో మాట్లాడేందుకు ప్రయత్నించాను. కానీ, వాళ్ల నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కమ్ బ్యాక్ కోసం చూస్తున్న నాకు తలుపులు మూసేశారు' అని ఈ ముంబై సారథి వాపోయాడు. అయితే.. సెలెక్టర్ల నుంచి పిలుపు అందినా, అందకున్నా ఒక క్రికెటర్‌గా తాను ఆటను ఎల్లప్పుడూ ప్రేమిస్తానని అంటున్నాడీ రంజీ హీరో. రెండేళ్ల క్రితం జట్టులో చోటు కోల్పోయిన రహానే ప్రస్తుతం దేశవాళీ సీజన్‌కు సిద్ధమవుతున్నాడు. ఓవైపు డొమెస్టిక్ క్రికెట్ ఆడుతూనే ఐపీఎల్‌లోనూ తన మెరుపు బ్యాటింగ్‌తో అలరిస్తున్నాడీ వెటరన్. అయితే.. 18వ సీజన్లో రహానే సారథ్యంలోని కోల్‌కతా నైట్ రైడర్స్(%ఖఖ=%)ప్లే ఆఫ్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## బాక్సింగ్ సమాఖ్య ఎన్నికలపై ఉత్కంఠ.. త్రిసభ్య కమిటీ ఏర్పాటు..!

భారత బాక్సింగ్ సమాఖ్య ఎన్నికలపై నెలకొన్న అనిశ్చితికి త్వరలోనే తెరపడనుంది. కార్యవర్గం పదవీ కాలం ముగిసి ఐదు నెలలు గడుస్తున్నా.. ఎన్నికలు జరగకపోవడంపై ఆగ్రహించిన ఒలింపిక్ సంఘం (%×ూూ%) అధ్యక్షురాలు పీటీ ఉష (%ూు ఖంష్ఘ్రు%) కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్షన్ నిర్వహణకు ఆటంకంగా మారిన అంశాలను నిగ్గు తేల్చడం కోసం ఆదివారం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. 'ప్రస్తుతం కార్యనిర్వాహక మండలిలో ఉన్న సభ్యుల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన ముగిసింది. అయినా సరే ఇప్పటివరకూ కొత్త కార్యవర్గం కోసం ఎన్నికలు మాత్రం జరుగలేదు. దాంతో, దేశంలో బాక్సింగ్ పోటీల నిర్వహణ, బీఎఫ్ఐ పనితీరుపై ప్రభావం పడుతోంది. అందుకే.. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశాం. వారం రోజుల్లో ఈ కమిటీ నివేదిక సమర్పించనుంది' అని ఉష తెలిపింది.



## ధోనీ రిటైర్మెంట్‌పై స్పందించిన సీఎస్‌కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్..!

ఐపీఎల్ 2025లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా మూడోసారి ఓటమిపాలైంది. 25 పరుగుల తేడాతో సీఎస్‌కేని ఓడించింది. ఈ మ్యాచ్ తర్వాత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గురించే ఎక్కువగా చర్చ సాగుతున్నది. 43 ఏళ్ల ధోని ఢిల్లీతో జరిగిన 11వ ఓవర్‌లో ఏడో నంబర్‌కు బ్యాటింగ్‌కు వచ్చాడు. చెన్నై 74 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి విజయానికి 56 బంతుల్లో 110 పరుగులు చేయాల్సింది. అయితే, మహి 26 బంతుల్లో కేవలం 30 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు. దాంతో ధోనీపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో.. ఆ జట్టు హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మద్దతుగా నిలిచాడు. ఐపీఎల్‌లో ధోనీ ఇప్పటికే బలంగానే ఆడుతున్నాడని చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో శనివారం చెపాక్ స్టేడియంలో ధోనీ తల్లిదండ్రులు కనిపించడంతో రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వ్యక్తమయ్యాయి. రిటైర్మెంట్ వ్యాఖ్యలను ఫ్లెమింగ్ సైతం ఖండించాడు. ధోనీ క్రికెట్‌కు వీడ్కోలు పలుకవడం లేదని.. ఇప్పటికీ ధోనీ అద్భుతంగా ఆడుతున్నాడని.. అతని భవిష్యత్‌పై మాట్లాడడం మానేశామని పేర్కొన్నారు. ఇంతకు ముందు ధోనీ తొమ్మిదో





నంబర్‌లో పంపడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. శనివారం మ్యాచ్‌లో ఏడో నెంబర్‌లో బ్యాటింగ్‌కు రాగా.. గతంలో బ్యాటింగ్ చేయలేకపోయాడు. వరుసగా మూడో ఓటమి నుంచి గట్టెక్కించ లేకపోయాడు. ధోనీని ఫ్లెమింగ్ సమర్థిస్తూ.. ఆ సమయంలో బ్యాటింగ్ చేయడం నిజంగా కష్టమని తెలిపారు. ధోనీ అభిరుచిని ప్రదర్శించారు. క్రీజులోకి వచ్చేసరికి బంతి కాస్త స్లోగా వస్తోందని అనుకుంటున్నానని.. ఫస్ట్ హాఫ్‌లో బావుంటుందన్నారు. విజయ్ శంకర్ తన ఇన్నింగ్స్ సమయంలో టైమింగ్‌ని తిరిగి పొందేందుకేనని.. అక్కడ ఆడటం కచ్చితంగా కష్టమేనని.. ప్రయత్నించినప్పటికీ మ్యాచ్ మా చేతుల్లోంచి జారిపోయిందన్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ సీనియర్ బ్యాట్స్‌మెన్ లోకేష్ రాహుల్ చెన్నైకి చెందిన ఎడమచేతి వాటం మణికట్టు స్పిన్నర్ నూర్ అహ్మద్‌ను లయలోకి రానివ్వలేదని.. దాంతోనే తమ జట్టు విజయంలో పెద్ద పాత్ర పోషించిందని ఢిల్లీ ప్రధాన కోచ్ హేమంగ్ బదానీ తెలిపాడు.



## బరువు తగ్గడానికి నీటి ఉపవాసం సులువైన మార్గమా? ప్రాణాలకే ప్రమాదమా?

బరువు తగ్గాలనే కోరికతో నేటి యువత ఏం చేయడానికి అయినా సిద్ధపడుతున్నారు. తమ అందం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. బరువు తగ్గడానికి ఎన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయి. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కొన్ని ట్రెండ్స్ యువత ప్రాణాలకే ప్రమాదంగా మారుతున్నాయి. అలాంటి ఘటనే కేరళలో జరిగింది. 18 ఏళ్ల అమ్మాయి ఆన్‌లైన్‌లో చూసిన వీడియోను నమ్మి, కొన్ని నెలల పాటు నీళ్లు మాత్రమే తాగి ప్రాణాలు కోల్పోయింది. నీటి ఉపవాసం- నిజమెంత? నీటి ఉపవాసం అంటే, కొన్ని రోజుల పాటు ఆహారం మానేసి కేవలం నీళ్లు మాత్రమే తాగడం. ఈ విధానం ద్వారా వేగంగా బరువు తగ్గవచ్చని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, ఇది ఎంత ప్రమాదకరమో చాలా మందికి తెలియదు. కొన్ని పరిశోధనల ప్రకారం, నీటి ఉపవాసం చేయడం వల్ల శరీరంలోని కణాలు తమను తాము శుద్ధి చేసుకుంటాయి. దీన్నే 'ఆటోఫాగి' అంటారు. అయితే, ఈ ప్రయోజనాలు చాలా తక్కువ కాలం మాత్రమే ఉంటాయి. %ూశ్రీంశీ =ఝుఎ% గ్రీన్ కార్డు ఉన్నా తరిమేస్తాం- తేల్చేసిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్..! 72 గంటలు దాటితే ప్రమాదమే! సాధారణంగా, నీటి ఉపవాసం 24 నుంచి 72 గంటల వరకు మాత్రమే చేయాలి. అంతకంటే ఎక్కువ రోజులు చేస్తే, అది ప్రాణాంతకం కావచ్చు. ఎక్కువ కాలం చేస్తే ప్రమాదకరం అని నిపుణులు చెబుతున్నారు. వాటర్ తాగడం 72 గంటలు దాటితే ఆరోగ్యానికి ప్రమాదం. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ (సోడియం, పొటాషియం) స్థాయిలు పడిపోతాయి. డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గడం) వస్తుంది. రక్తపోటు, చక్కెర స్థాయిలు పడిపోతాయి. గుండె పనితీరు మందగిస్తుంది. కండరాలు బలహీనపడతాయి. కిడ్నీలు దెబ్బతింటాయి. చివరికి ప్రాణాలు కూడా పోవచ్చు. మొదటిసారి నీటి ఉపవాసం ప్రయత్నించే వారికి, బలహీనత, మైకము మరియు తక్కువ రక్తపోటు సాధారణ దుష్ప్రభావాలు తలెత్తుతాయి. ఎవరికి ప్రమాదం? నీటి ఉపవాసం 72 గంటల మించితే ఆరోగ్యానికి ప్రమాదమే. గర్భిణీ స్త్రీలు, పిల్లలు ఆనారోగ్యాలకు గురైయ్యే అవకాశం ఉంది. గుండె, కిడ్నీ సమస్యలు ఉన్నవారు నీటి ఉపవాసానికి దూరంగా ఉండటం మంచిది. నీటి ఉపవాసం చేయాలనుకుంటే, ముందుగా డాక్టర్‌ను సంప్రదించాలి. క్రమంగా ఆహారం తగ్గించాలి, ఒకేసారి మానేయకూడదు. పుష్కలంగా నీళ్లు తాగాలి. ఏదైనా సమస్య వస్తే వెంటనే ఉపవాసం ఆపేయాలి.

## రోజూ రాగి జావ తాగుతున్నారా
# అయితే, ఇవీ తెలుసుకోవాల్సిందే..!!



రాగిజావ. ప్రాచుర్యం పొందిన పోషక పదార్ధం. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహారం. శరీరానికి కావాల్సిన పోషకాలను అందించటం లో సహకరిస్తుంది. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఉదయం వేళ ఖాళీ కడుపుతో తీసుకుంటే మరింత శక్తివంతగా పని చేస్తుంది. అదే విధంగా జీర్ణ వ్యవస్థ పని తీరు ను మెరుగు పరుస్తుంది. కడుపులో సహజంగా వచ్చే సమస్యలను నియంత్రిస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండుగా ఉండటంతో పాటుగా బరువు తగ్గించటంలోనూ సహాయ కారిగా నిలుస్తుంది. అయితే, ఈ రాగి జావ ఎంత మంచిదో... అతిగా తీసుకుంటే సమస్యలు ఉన్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రాగిజావ సహజ సిద్దంగా శరీరానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే కాల్షియం.. పోషకాలు ఎంత గానో ఉపకరిస్తాయి. చర్మానికి కావాల్సిన తేమను అందించి..ఆరోగ్యంగా ఉంచేందుకు సహకరి స్తుంది. మధుమేహ వ్యాధి గ్రస్తులకు ఈ జావ మేలు చేస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ మోతాదు తక్కువగా ఉంటుంది. దీని కారణంగా చెక్కెర స్థాయి నియంత్రణలో ఉంచుతూ.. శరీరానికి శక్తిని అందిస్తుంది. ఉదయం వేళలో తీసుకోవటం ద్వారా శరీరానికి తక్షణ శక్తిని ఇస్తూనే.. ఎముకలకు బలాన్నిస్తుంది. ఇందులో ఉండే ప్రొటీన్ కణాల పునరుద్ధరణకు సహకరిస్తుంది. ఇక, ఇదే సమయంలో రాగిజావ కు ప్రతీ రోజు ఒక సమయం కేటాయించి.. ఆ టైమ్ లో తీసుకోవటం ద్వారా ఆరోగ్య పరంగా ప్రయోజనం ఉంటుందని నిపుణులు సూచిసు న్నారు. రాగిజావ వినియోగంలోనూ కొన్ని సూచనలు చేస్తున్నారు. రాగి జావ ఉదయం వేళ తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయి. రాత్రి సమయంలో కొందరికి ఇబ్బందులకు కారణం అవుతుందని చెబుతున్నారు. అదే విధంగా మూత్రాయశయ సమస్యలు... కిడ్నీల్లో రాళ్ల ఉన్న వారు రాగిజావ తీసుకోకపోవటం మంచిదని సూచిస్తున్నారు. బరువు పెరగాల నుకొనే వారికి రాగిజావ వలన ప్రయోజనం ఉండదు. అదే విధంగా మోతాదు మేరకు వినియోగిస్తే సమస్యల ఉండవని.. అంతకు మించి తీసుకుంటే కడుపులో ఉబ్బరం తో పాటుగా డయేరియాకు అవకాశం ఉంటుందని అలర్ట్ చేస్తున్నారు. థైరాయిడ్ సమస్యలు ఉన్న వారు వైద్యుల సూచనల మేరకే రాగిజావను తీసుకోవటం మంచిది. ప్రస్తుతం ఇన్ స్టంట్ గా వస్తున్న రాగిజావ కంటే ఇంట్లో తయారు చేసుకునే రాగిజావ ఆరోగ్య రీత్యా మంచిది.

## నిద్ర పట్టట్లేదా? హాయైన నిద్ర కోసం
# ఈ హెర్బల్ టీలను తాగండి!




ప్రస్తుత సమాజంలో చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఎవరైతే నిద్ర సరిగ్గా పోరో వారి ఆరోగ్యం పాడవుతుంది. వారు చురుగ్గా పనిచేసుకోలేరు. ఎక్కువకాలం నిద్రలేమి సమస్య కొనసాగితే ఆరోగ్యానికి చేటు జరుగుతుంది. కాబట్టి ఇటువంటి వారికి నిద్ర పట్టడం కోసం కొన్ని హెర్బల్ టీ లు ఎంతగానో సహకరిస్తున్నాయి. మరి వాటిని గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఈ టీ తాగితే హాయిగా నిద్ర పడుతుంది సాధారణంగా నిద్రపోకుండా ఉండాలంటే టీ తాగుతారు. అయితే మంచి నిద్ర పోవడానికి కూడా కొన్ని రకాల టీలు ఉపయోగపడతాయి. ఇవి మన మానసిక ఆందోళనను తగ్గించి, ఒత్తిడిని తగ్గించి మనకు బాగా నిద్ర పట్టేందుకు దోహదం చేస్తాయి. ప్రశాంతతను కలిగించి నిద్రను మెరుగుపరుస్తాయి. ఇక అటువంటి టీలలో గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీతో హాయిగా నిద్ర గ్రీన్ టీ లో ఎల్ థియనైన్ అనే అమైనో యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. గ్రీన్ టీ తాగినప్పుడు చాలా హాయిగా అనిపించి నిద్ర పడుతుంది. అయితే కెఫీన్ తక్కువగా ఉండే గ్రీన్ టీ రకాన్ని ఎంచుకొని తాగడం ఎంతో మంచిది. ఇక మనకు నిద్ర బాగా పట్టడానికి ఉపయోగపడే టీ లలో చామంతి టీ ఒకటి. చమోమైల్ టీ, లావెండర్ టీ తో హాయిగా నిద్ర ఈ చామంతి టీ ని తాగడం వల్ల కూడా ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. చమోమైల్ టీలో ఉండే ఫ్లేవర్స్ శరీరానికి హాయిని ఇస్తాయి ఇది నాణ్యమైన నిద్ర పట్టడానికి ప్రతి ఒక్కరికి సహకరిస్తుంది. ఇక ప్రశాంతమైన నిద్రపోవడానికి లావెండర్ టీ కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. దీనివల్ల మన నిద్రలో నాణ్యత పెరుగుతుంది. ఈ టీ తాగినట్లయితే మన శరీరం చాలా రిలాక్స్ అవుతుంది. ఆందోళన తగ్గుతుంది. గిన్ సెంగ్ టీ గిన్ సెంగ్ టీ.. ఈ టీలో అడాప్టేజన్ కాంపౌండ్స్ ఎక్కువగా ఉంటాయి.. ఇవి మన శరీరంలో హార్మోన్ల అసమతుల్యతను తగ్గిస్తాయి. ఇవి మనం ప్రశాంతంగా నిద్రపోవడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ గిన్ సెంగ్ టీ బ్యాగులు మార్కెట్లో బాగానే లభ్యమవుతున్నాయి. త్వరలో నక్కతోక తొక్కి సంపన్నులయ్యే రాశులు వీరే.. రాసి పెట్టుకోమన్న రాహువు! వలేరియన్ మొక్క వేరుతో చేసిన టీ ఇక మనకు ప్రశాంతంగా నిద్ర పట్టించే టీ లలో వలేరియన్ మొక్క వేరుతో చేసే టీ ఒకటి. వలేరియన్ మొక్క వేరులో చాలా ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి నిద్రలేమి సమస్యను తగ్గిస్తాయి. ఈ టీ తాగడం వల్ల నిద్ర మెరుగుగా పడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గి నాణ్యమైన నిద్రకు ఈ టీ ఎంతగానో సహకరిస్తుంది.

## మందార పూల టీ తాగితే మీ ఆరోగ్యంలో జరిగేవి అద్భుతాలే.. ట్రై చెయ్యండి!

ఇటీవల కాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నాం. ముఖ్యంగా ఉదయం పూట టీ తాగే విషయంలో చాలామంది తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తేయాకుతో తయారుచేసిన టీ కి బదులు శంఖు పూల టీ, మందార పూల టీ, తులసి ఆకుల తో టీ, గ్రీన్ టీ, బ్లూ టీ, లెమన్ టీ ఇలా రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. మందార పువ్వులలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ప్రస్తుతం మనం మందార పూలతో తయారుచేసే టీ లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం. మందార చెట్టు రకరకాల రంగులతో రకరకాల సైజులలో పూస్తుంది. మందార పువ్వులలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. మందార పువ్వులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడంవల్ల ఇది మన శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. %ూశ్రీంశీ =ఝుఎ% రేపటినుండి ఈ రాశులవారికి జాక్ పాట్.. వెలిగిపోతారన్న సూర్యుడు మందార పూల టీతో యవ్వనంగా మందార పూల టీ తాగితే మన చర్మం వృద్ధాప్య సంకేతాలను ఇది తగ్గిస్తుంది. శరీరాన్ని డిహైడ్రేడ్ కాకుండా మందార పూల టీ కాపాడుతుంది. మందార పూల టీ ని తాగడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బరువు కూడా తగ్గుతారు. ఇక మందార పూల టీని తయారు చేసే విధానానికి వచ్చినట్లయితే మందార పువ్వులను బాగా ఎండబెట్టి ఆ ఎండిన పూలను పక్కన పెట్టుకోవాలి. మందార పూల టీ తో బరువుకు చెక్ నీటిని బాగా మరగపెట్టి అందులో ఎండిన మందార పూలను వేసి మరిగించాలి. ఇక మందార పువ్వుల టీ ని తయారు చేయడానికి ఎండిన పువ్వులనైనా, తాజాగా ఉన్న పువ్వులనైనా వాడవచ్చు. ఈ పూల టీని తాగితే బరువు కూడా తగ్గుతారని ఎన్నో అధ్యాయాలు ఇప్పటికే వెల్లడించాయి. దీనిని ఒక హెర్బల్ టీ గా చెప్తారు. ఈ టీతో అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. మందార పూల టీ తో డయాబెటిస్, బీపీ కంట్రోల్ మందార పూల టీతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది.

# మార్కెట్

## బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు!




న్యూఢిల్లీ : బీమా ప్రీమియం చెల్లింపుదారులకు త్వరలో ఊరట లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా ప్రీమి యం వసూళ్లపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించే విషయంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయి లో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ సూచనలు చేయాలని జీఎస్టీ కౌన్సిల్ ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. మే, జూన్ నెలలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంకాబో తున్నది. ప్రస్తుతం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూళ్లపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిని తగ్గించాలనే ప్రతిపాదనపై గత కొన్నేండ్లుగా చర్చలు జరుగుతున్నప్పటికీ ఇంకా కొలిక్కిరాలేదు. ఈ సారి కొలిక్కిరానున్నట్లు, ఎంతమేర తగ్గించేదానిపై చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వవర్గాలు సూచనప్రా యంగా వెల్లడించాయి. ప్రీమి యం వసూళ్లపై జీఎస్టీని సున్నా లేదా 5 శాతం లేదా 12 శాతానికి తగ్గించే అవకాశాలున్నాయి. కానీ, ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బీమా రంగ ప్రతినిధులు కలుసుకొని 12 శాతం విధించాలని సూచించారంట. పలువురు రాష్ట్ర మంత్రులు కూడా 5 శాతం విధించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఐఆర్‌డీఏఐ..బీమా రంగ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నది. త్వరలో జీఎస్టీ కౌన్సిల్‌కు ఒక నివేదికను సమర్పించనున్నది.

# ఎంఎస్ఎంఈలపై శీతకన్ను

ప్రభుత్వం నుంచి అందని రుణవసతి
పోటీని తట్టుకోలేక అనేక సంస్థలు మూత

హైదరాబాద్, జూలై 12 (నమస్తే తెలంగాణ): దేశ ఆర్థిక వృద్ధితోపాటు ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లభించడం లేదు. రుణ వసతి, సాంకేతిక సహకారం అందక, అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీని తట్టుకోలేక అనేక ఎంఎస్ఎంఈలు నష్టాల్లో నడుస్తున్నాయి. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లోని చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయి. 2022-23 డాటా ప్రకారం.. ఎంఎస్ఎంఈ రంగం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 30.1%, తయారీ రంగంలో 36%, దేశ ఎగుమతుల్లో 45% వాటాను కలిగి ఉన్నది. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పోర్టల్ (యూఆర్‌పీ), ఉద్యమ్ అసిస్ట్ ప్లాట్‌ఫాం (యూఏపీ) డాటా ప్రకారం.. 2025 మార్చి 15 నాటికి దేశవ్యాప్తంగా 6,13,37,576 ఎంఎస్ఎంఈలు ఉన్నాయని, వాటి ద్వారా 18,17,67,574 మంది ఉపాధి పొందుతున్నారని కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. యూపీఆర్‌లో రిజిస్టర్ అయిన ఎంఎస్ఎంఈల సంఖ్య 2020-25 మధ్య కాలంలో 28.29 లక్షల నుంచి 6.13 కోట్లకు పెరిగింది. రిజిస్ట్రేషన్లు ఏటేటా పెరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం విధించిన కఠిన నిబంధనలు ఎంఎస్ఎంఈల మనుగడను దెబ్బతీస్తున్నాయి.



### కొవిడ్ కాలంలో 25% పరిశ్రమలు మూత


గత దశాబ్దంలో (2015-2025) దేశవ్యాప్తంగా మూతపడిన ఎంఎస్ఎంఈలపై జాతీయ స్థాయిలో కచ్చితమైన డాటా అందుబాటులో లేదు. కానీ, కొన్ని నివేదికల ప్రకా రం.. ఆర్థిక ఒత్తిడి, నగదు ప్రవా హ సమస్యలు, ఆలస్య చెల్లింపులు, వస్తు, సేవల పన్ను (జీఎస్టీ), డీమానిటైజేషన్ (పెద్దనోట్ల రద్దు) లాంటి విధానాలతోపాటు కొవి డ్ మహమ్మారి వల్ల అనేక ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. కొవిడ్ సంక్షోభ సమయం (2020-21)లో దేశవ్యాప్తంగా దాదాపు 20-25% ఎంఎస్ఎంఈలు తాతాలికంగా లేదా శాశ్వతంగా మూతపడినట్టు అంచనా.

### సెక్షన్ 43బీలో హెచ్ క్లాజ్‌తో కష్టాలు

ఆర్థిక చట్టం-2023 ద్వారా ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 43బీలో 'హెచ్' క్లాజ్‌ను చేర్చారు. ఈ నిబంధన ప్రకారం.. ఎంఎస్ఎంఈలకు చెల్లించాల్సిన మొత్తాలను సమయ పరిమితి (రాతపూర్వక ఒప్పందం ఉంటే 45 రోజులు, లేకపోతే 15 రోజులు) లోగా చెల్లించాలి. ఈ సమయం మించితే చెల్లింపు జరిగిన సంవత్సరంలోనే డిడక్షన్‌గా అనుమతించబడుతుంది. ఈ నిబంధన వల్ల ఎంఎస్ఎంఈలకు సకాలంలో చెల్లింపులు అందుతున్నప్పటికీ కొన్ని కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. దీంతో పెద్ద సంస్థలు ఎంఎస్ఎంఈలతో వ్యాపారం చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా ఆర్డర్లు తగ్గడం లాంటి సమస్యలు తలెత్తాయని ఎంఎస్ఎంఈ సంఘాలు వాపోతున్నాయి. 'హెచ్' క్లాజ్ వల్ల పన్ను భారం పెరుగుతున్నదని, నగదు ప్రవాహంపై ఒత్తిడి పడుతున్నదని కొన్ని సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిబంధనను తొలగించాలని లేదా తొలగించాలని ఎంఎస్ఎంఈ సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని వెల్లడించలేదు.

# కృత్రిమ మేధతో భవితకు ధీమా


కృత్రిమ మేధ (ఎఐ) అనేది యంత్రాలు మానవులవలే ఆలోచించి, మానవ సామర్థ్యాలను అనుకరించే పనులను చేయగల సాంకేతికత. ఈ సాంకేతికత భారీ డేటాను సేకరించి, గణిత నమూనాలు లేదా అల్గారిథమ్‌ల ద్వారా నమూనాలను గుర్తించి, ఊహలు చేసేందుకు శిక్షణ పొందుతుంది. శిక్షణ తర్వాత, ఈ అల్గారిథమ్‌లు వివిధ అనువర్తనాల్లో ఉపయోగించబడతాయి. కొత్త డేటా నుండి నేర్చుకుంటూ, చిత్రాన్ని గుర్తించటం, భాషా ప్రాసెసింగ్, డేటా విశ్లేషణ వంటి సంక్లిష్ట పనులను మరింత ఖచ్చితత్వంతో నిర్వహిస్తాయి. ఎఐలో ప్రధాన రకాలు ఉన్నాయి. మెషిన్ లెర్నింగ్ డేటా నుండి నేర్చుకుని నిర్దిష్ట పనులను చేస్తుంది. దాని ఖచ్చితత్వం అనుభవంతోపాటు పెరుగుతుంది. డీప్‌లెర్నింగ్ మానవ మెదడును పోలి ఉంటుంది. అది న్యూరల్ నెట్‌వర్క్‌ల ద్వారా సంక్లిష్ట నమూనాలను గుర్తిస్తుంది. వైద్య చిత్రాల విశ్లేషణ, ఉపగ్రహ చిత్రాల్లో కదలికలు, ప్రకంపనలను గుర్తించడం వంటి పనులకు ఉపయోగపడుతుంది. న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్‌ఎల్‌పి) మానవ భాషను అర్థం చేసుకుని, సంభాషించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జనరేటివ్ ఎఐ టెక్ట్స్, చిత్రాలు, వీడియోల వంటి కొత్త కంటెంట్‌ను సృష్టిస్తుంది. కళ, వినోదం, మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ మొదలైన అనేక రంగాల్లో, వాటి అభివృద్ధిలో అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ఎఐ ఏజెంట్లు స్వయంచాలకంగా (తమకు తామే స్వయంగా) నిర్ణయాలు తీసుకుంటాయి. ఏజెంటిక్ ఎఐ బహుళ ఏజెంట్ల సమన్వయంతో సంక్లిష్ట పనులను నిర్వహిస్తుంది. ఉదాహరణకు, పరిశోధన లేదా సాఫ్ట్‌వేర్ సమస్యల వంటివి పరిష్కరిస్తుంది. ఎఐ నాలుగు వర్గాలుగా విభజించబడింది: రియాక్టివ్ ఎఐ సమాచారం ఆధారంగా ఫలితాలను ఉత్పత్తి చేస్తుంది. లిమిటెడ్ మెమరీ ఎఐ గత డేటాను ఉపయోగించి ఊహలు చేస్తుంది. థియరీ ఆఫ్ మైండ్ ఎఐ మానవ భావోద్వేగాలను అర్థం చేసుకునే సైద్ధాంతిక సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సెల్ఫ్- అవేర్ ఎఐ యంత్రాలకు మానవ స్థాయి స్పృహను ఇవ్వగల



సైద్ధాంతిక దశను కలిగి ఉంటుంది. ప్రస్తుతం, ఎఐ సమస్యలను పరిష్కరించడం, పరిష్కారాలను అభివృద్ధి చేయడం, ప్రశ్నలకు సమాధానమివ్వడం, సూచనలను అందించడం వంటివి చేస్తోంది. 'డ్రాప్‌బాక్స్', 'చాట్‌జిపిటి', 'సౌండ్‌రా' వంటి సాధనాలు మన సమయాన్ని ఎంతగానో ఆదా చేస్తాయి. ఉత్పాదకతను పెంచుతాయి. స్మార్ట్ ఫోన్ అసిస్టెంట్లు, ఇ-కామర్స్ సిఫారసు వ్యవస్థలు, స్వయంచాలక వాహనాలు, మోసం గుర్తింపు, ఆరోగ్య సంరక్షణ, వాతావరణ పరిశోధనలో ఎఐ ఉపయోగించబడుతోంది. ఎఐ కొత్త విద్యుత్ అని ఆండ్రూ ఎన్జీ పేర్కొన్నారు. గూగుల్ మ్యాప్స్, టెక్ట్స్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ వంటి రోజువారీ సాధనాల్లో ఎఐ ఇప్పటికే ఉంది. ఎఐ నైపుణ్యాల డిమాండ్ గత దశాబ్దంలో నాలుగు రెట్లు పెరిగింది. ప్రస్తుతం ఎఐ సంబంధిత ఉద్యోగులకు 11 శాతం ఎక్కువ వేతనం లభిస్తున్నాయి. సమాచారం, ఆర్థిక శాఖ, పరిపాలన రంగాలలో ప్రత్యేకంగా ఎఐని ఉపయోగిస్తున్నారు. అనేక ఇతర రంగాలలో ఎఐ వాడకం నానాటికీ అనూహ్యంగా పెరుగుతోంది. ఎఐ డేటా ఎంట్రీ వంటి పునరావృత (రొటీన్) పనులను ఆటోమేట్‌గా వేగంగా పని చేస్తుంది. భారీ డేటాను సైతం విశ్లేషించి, తార్కిక నిర్ణయాలకు సహాయపడుతుంది. చాట్ బాట్‌లు కస్టమర్ డిమాండ్ మేరకు స్ట్రీమ్‌లైన్ చేస్తాయి. జెపి మోర్గాన్ ఒమ్ని ఎఐ ప్లాట్‌ఫారమ్ ఆర్థిక అంతర్ దృష్టులను అందించి, ఖర్చులను తగ్గిస్తుంది. 2028 నాటికి 90 శాతం యజమానులు ఎఐని అమలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఎఐ ఆటోమేషన్ 25 శాతం ఉద్యోగాలను భర్తీ చేయవచ్చు. కానీ సైబర్ సెక్యూరిటీ, డేటా విశ్లేషణ వంటి కొత్త రంగాల్లో అవకాశాలను మరింత ఎక్కువగా సృష్టించే అవకాశం ఉంది. ఆర్థికం, ఇ-కామర్స్, ఆరోగ్య సంరక్షణ, విద్య, బీమా, న్యాయ సేవలు ఇలా అనేక రంగాల్లో ఎఐ వాడకం విస్తరించుకుంటూపోతుంది. గ్రంథాలయలలో ఎఐ వాడకం ఇంకా ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, జ్ఞాన ప్రాప్యతను విస్తరిస్తుంది. చాట్‌బాట్‌లు కస్టమర్ ను గుర్తించటం, నిర్ధారణ చేసుకోవటం, డేటా పర్యవేక్షణ, ఖర్చు ఆదాలో సహాయపడుతునతున్నాయి. కానీ ప్రస్తుతం అసమర్థమైన స్పందనల కారణంగా మానవ లైబ్రరీయన్‌లను పూర్తిగా రీప్లేస్ చేయలేవు. మనిషికి బహు విధాలుగా ఉపయోగపడే సాధనంగా చెప్పచ్చు. ఎఐ సర్క్యులేషన్, కాటలాగింగ్ వంటి పనులను ఆటోమేట్‌గా చేస్తుంది, 'టెక్ట్ టు -స్పీచ్' ద్వారా సౌలభ్యతను మెరుగుపరుస్తుంది, డేటా విశ్లేషణ, విషయ సేకరణ, విషయ నిర్వహణ, మెటా డేటా ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. లైబ్రరీయన్‌లు ఎఐని గురించిన అవగాహను పెంచుకోవాలి. దానికి సంబంధించిన జ్ఞానాన్ని లోతుగా పొందాలి. అందుకు వర్క్‌షాప్‌లు, శిక్షణా తరగతులు ఎక్కువగా నిర్వహించాలి. ఎఐ పై ప్రపంచ వ్యాప్తంగా అనేక విధాలుగా పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిలో అప్ డేట్ వర్షన్లు గురించి లెబ్రేరియన్స్ ఎప్పటికపుడు తెలుసుకుంటూ ఉండాలి. ఎఐని బాధ్యతాయుతగా ఉపయోగించాలి. గమనించాల్సిన విషయాలు: ఎఐ ఎల్లప్పుడూ ఖచ్చితమైనది కాదు. ఎఐ పై మానవ తనిఖీ, పర్యవేక్షణ అవసరం. న్యాయ శాస్త్రంలో, పరిశోధనా రంగాలలో దీనిని జాగ్రత్తగా ఉపయోగించాలి. ఎందుకంటే ఇది కొన్ని తప్పుడు సమాచారాన్ని ఉత్పత్తి చేయవచ్చు. దీనికి వేగంగా సమాచారాన్ని తీసుకుని విశేషణ చేస్తుంది. అయితే అది విషయాన్ని నేర్చుకునే సమయంలో తప్పు సమాచారం ఇస్తే దానినే యథాతథంగా నేర్చుకొని తప్పు సమాధానమే మనకు ఇస్తుంది. రఫ్ డ్రాఫ్ట్‌లు, రాయడంలో లోపాల తగ్గిస్తుంది. పదేపదే చేయవలసిన రొటీన్ పునరావృత పనులకు ఎఐ ఉపయోగపడుతుంది. కానీ, అది ప్రస్తుత పరిస్థితుల్లో భావోద్వేగాలను వ్యక్తీకరించలేదు. భవిష్యత్తులో చెప్పలేం. అందుకే దీనికి మానవ స్పర్శ అవసరం. ఎఐ సాక్షరత పాఠశాల పాఠ్యాంశాల్లో భాగం కావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది భవిష్యత్తు కెరీర్‌లకు ఉపయోగపడుతుంది. సామాజిక అభివృద్ధికి అది కీలకం కానుంది. ఎఐని గురించి ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. దీనిని సమర్థవంతంగా ఉపయోగించడానికి నిరంతర శిక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి అవసరం ఉంటుంది.

# మహిళల కోటాలో బీహార్ ఆదర్శం

మహిళలు విద్యావంతులైనప్పుడు మాత్రమే జనాభా పెరుగుదల అదుపు లోకి వస్తుంది. మహిళలు నిరక్షరాస్యులుగా ఉండటం వల్ల అణిచివేతకు గురౌతూ జనాభా నియంత్రణను కట్టడి చేయలేకపోతున్నారు. వారు విద్యావంతులైతేనే జనాభా నియంత్రణ సాధ్యమవుతుంది' అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 2023 జనవరిలో బీహార్ రాష్ట్రంలో సమాధాన్ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న సమయంలో వ్యాఖ్యానించడం మహిళల సాధికారతపై ఆయనకున్న అంకిత భావాన్ని తెలియజేస్తుంది. తాజాగా బీహార్‌లోని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 35 శాతం రిజర్వేషన్ (%దీఅష్ట్రుతీ షీఎవఅ తీవంవతీఱఝఅశీఅ%) కల్పిస్తామని నితీశ్ కుమార్ నిర్ణయించడం మహిళల కోటా విషయంలో ఆదర్శబాటలో ముందడుగు వేసినట్టు స్పష్టమవుతోంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగనున్నందున మహిళల ఓట్లను గుత్తగోలుగా కొల్లగొట్టడానికి ఈ ఎత్తుగడ అని విపక్షాల నుంచి విమర్శలు వస్తున్నా ఈ నిర్ణయం మహిళల జీవితాల్లో ప్రగతిదాయకమైన మార్పు తీసుకు వస్తుందని చెప్పవచ్చు. మద్యపాన నిషేధం, కులగణన వంటి బృహత్తర ప్రణాళికలను అమలులోకి తెచ్చి దేశం మొత్తం మీద ప్రత్యేకతను సాధించుకున్న బీహార్ రాష్ట్రం మరో సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. బీహార్‌లో శాశ్వత నివాసితులుగా ఉన్న స్థానిక మహిళలకే కులాలకు అతీతంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో (%దీఅష్ట్రుతీ షీఎవఅ తీవంవతీఱఝఅశీఅ%) అన్ని విభాగాల పోస్టులకు ఈ ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. స్థానికత అంటే కనీసం మూడేళ్ల నుంచైనా బీహార్‌లో ఉంటున్నట్టు ఆధారాలు చూపించాలి. స్వంతగా ఇల్లు లేదా భూమి ఉండాలి. మహిళలకైతే రాష్ట్రానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగి ఉండాలి. ఈ నిర్ణయం బీహార్ రాష్ట్రేతర మహిళా ఉద్యోగులపై ఎలాంటి నష్టం కలిగించదు. ఎందుకంటే ఇదివరకే వీరు 35 శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు పొందారు. ఇప్పుడు నిబంధన ప్రకారం బీహార్ నివాసులు కాని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అర్హత ఉండదు. 2016 లో కూడా నితీశ్ ప్రభుత్వం మహిళలకు (%దీఅష్ట్రుతీ షీఎవఅ తీవంవతీఱఝఅశీఅ%) 35 శాతం రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చింది. అప్పుడు ఆర్‌జెడి, కాంగ్రెస్ మిత్రపక్షాలతో జెడి(యు) అధికార కూటమికి కూడా ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ ఉండేవారు. అప్పుడు మహిళలకు 35 శాతం రిజర్వేషన్ ముఖ్యంగా పోలీస్ రిక్రూట్‌మెంట్, కో ఆపరేటివ్ సొసైటీలు తదితర కొన్ని రంగాలకే ఈ రిజర్వేషన్ అమలు చేశారు. అంతకు ముందు 2013లో పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ అమలుకాగా, కోఆపరేటివ్ సొసైటీల్లో 50 శాతం వరకు మహిళలకు రిజర్వేషన్ కల్పించి మహిళా పక్షపాతిగా నితీశ్ పేరు తెచ్చుకున్నారు. బాలికల విద్యకు సంబంధించి ముఖ్యమంత్రి బాలికా సైకిల్ యోజన (నగదు పంపిణీ), ముఖ్యమంత్రి కన్యా ఉద్ధవ్ యోజన (విద్యార్థినులైన బాలికలకు ఆర్థిక సాయం) అమలు చేశారు. 2016 లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్‌లో 'స్థానికులు' అన్న పరిమితి విధించకపోవడం విమర్శలకు దారి తీసింది. కానీ ఇప్పుడు 'స్థానికత' తప్పనిసరి చేయడంతో రాష్ట్రంలోని మహిళలకే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం లభించింది. దేశంలోనే మూడవ అత్యధిక జనాభా కలిగిన బీహార్‌లో 2001లో 8.3 కోట్ల మంది ఉండగా, 2011 నాటికి 10.41 కోట్ల మంది ఉన్నారు. వీరిలో పురుషులు 5,42.78,157 కాగా, మహిళలు 4,98,21, 295 మంది వరకు ఉన్నారు. ఈ దశాబ్ద కాలంలో జనాభా పెరుగుదల 28.43 శాతం వరకు కనిపించింది. జనాభా వేగంగా పెరుగుతుండడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. నిరుద్యోగం, ఆర్థిక అసమానత, పరిమిత వనరులు, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు, విద్యావకాశాలు ఇవన్నీ సవాలుగా నిలిచాయి. 2023 కులగణన ప్రకారం బీహార్‌లో అక్షరాస్యత 79.8 శాతం వరకు పెరిగింది. 2011లో 61.18 శాతం మాత్రమే ఉండేది. అంటే 18 శాతం దశాబ్ద కాలంలోపెరిగింది. రాష్ట్ర జనాభాలో 1.57 శాతం కన్నా తక్కువ మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారు. గత నెల వరకు పోలీస్ శాఖలో 36 వేల మంది మహిళలు పని చేస్తున్నారు. 2007 నుంచి 2.5 లక్షల కన్నా ఎక్కువ మంది మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మహిళా సాధికారతే ప్రధాన లక్షంగా నితీశ్ ప్రభుత్వం పాలనా సంస్థల్లో కూడా మహిళలకు పట్టం కట్టింది. పంచాయతీల్లో గత కొన్నేళ్లుగా మహిళలకు 50 శాతం కోటా కల్పించింది. మహిళా స్వయం సహాయక సంఘాలు కూడా 10 లక్షల కన్నా ఎక్కువే ఉన్నాయి. ఇక వివిధ రాష్ట్రాల్లో మహిళల ఉద్యోగ కోటాను పరిశీలిస్తే 2006లో ఉత్తరాఖండ్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా అభ్యర్థులకు 30% సమాంతర రిజర్వేషన్ కల్పించింది. ఆ రాష్ట్రంలో నివసించే స్థానిక మహిళలకే వర్తింపచేసింది. 2022 లో కర్ణాటక ప్రభుత్వం అన్ని విభాగాల్లో అవుట్ సోర్స్ మహిళా ఉద్యోగులకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసింది. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హౌస్ కీపింగ్ సిబ్బంది, ఇతర గ్రూప్‌డి ఉద్యోగులు, డ్రైవర్లను అవుట్ సోర్సింగ్ ద్వారా నియమించింది. స్వయం ప్రతిపత్తి సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఈ రిజర్వేషన్ వర్తించేలా చర్యలు తీసుకుంది. 2022లో మహిళా దినోత్సవం సందర్భంగా త్రిపుర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో , ఉన్నత విద్యాసంస్థల్లో మహిళలందరికీ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయించింది. 2020 లో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం పంజాబ్ సివిల్ సర్వీస్, బోర్డులు, కార్పొరేషన్లకు ప్రత్యక్ష నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు ఆమోదించింది.



# ఈ దోపిడీని 'చెప్పు'తో కొడదాం

కొల్హాపురి చెప్పులు ఒక సాధారణ గ్రామీణ పాదరక్షగా భావించే ఈ తోలు చెప్పులు ఇటీవల అంతర్జాతీయ వార్తల్లో చోటుచేసుకున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలనిండా వేలాది కుటుంబాలకు జీవనాధారం అయిన ఈ చేతితో తయారయ్యే సంప్రదాయ కళాకృతి, ఈసారి ఫ్యాషన్ రంగంలోని ఓ పెద్ద బ్రాండ్ వల్ల ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. మిలాన్ ఫ్యాషన్ వీక్‌లో ప్రాడా సంస్థ విడుదల చేసిన ఓపెన్-టో లెదర్ శాండల్స్ మన పూర్వీకులు వందల ఏళ్లుగా తయారు చేస్తున్న కొల్హాపురి చెప్పుల్లా ఉండటంతో పెద్ద వివాదం ప్రారంభమైంది. ఈ చెప్పులకు ప్రాడా 'లెదర్ శాండల్స్' అనే పేరు పెట్టి భారత మూలాల గురించీ, కళాకారుల వారసత్వంపై ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం తీవ్రవిమర్శలకు దారితీసింది. ఇదే సమయం లో, ఈ చెప్పులు సుమారు రూ. 1,00,000 ధరకు విక్రయించబోతున్నట్లు తెలుస్తుండగా భారతదేశంలో అదే రకమైన అసలైన చెప్పులు రూ. 400 నుంచి రూ. 1000 మధ్యే లభిస్తున్నాయని పలువురు గుర్తు చేశారు. ఇదే విషయాన్ని 'సాంస్కృతిక దోపిడీ' గా పలువురు నిపుణులు అభివర్ణించారు. సామాజిక మాధ్యమాల్లో ఈ విషయం వైరల్ కావడంతో, రాజకీయ నాయకులు, కళాకార సంఘాలు, సామాన్య ప్రజలు పెద్దఎత్తున ప్రాడాను విమర్శించారు. చివరకు ఈ వివాదం న్యాయపరిధిలోకి వెళ్లింది. 2025 జులై 2న మేధో సంపత్తి న్యాయవాది గణేశ్ హింగ్మిరే బాంబే హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేశారు. ఇందులో ప్రాడా సంస్థ బహిరంగ క్షమాపణ చెప్పాలని, కల్చరల్ జిఐ ఉల్లంఘనకు పరిహారం చెల్లించాలని కోరారు. ప్రత్యేకంగా, కొల్హాపురి చెప్పులు 2019లో జిఐ ట్యాగ్ పొందినట్టు, దీన్ని ఉల్లంఘించడం చట్టరీత్యా తప్పని ఆయన వాదించారు. ఇవన్నీ జరుగుతున్న సమయంలో, ప్రాడా తమ చెప్పుల డిజైన్ శతాబ్దాల నాటి భారతీయ హస్తకళ నుండి ప్రేరణ పొందింది అని ఒక ప్రకటనలో అంగీకరించింది. అంతేకాదు, భారత కళాకారుల సంఘాలతో సంభాషణకు సిద్ధమని చెప్పింది. మహారాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్‌తో సమావేశానికి కూడా ఒప్పుకుంది. ఇది ఒక దిశగా మంచి పరిణామంగా భావించవచ్చు. ఇక ఈ సందర్భంగా కొల్హాపురి చెప్పుల చరిత్రను ఓసారి వెనక్కి తిరిగి చూడాల్సిందే. వీటి ఉద్భవం 12వ శతాబ్దం వరకువెళ్తుంది. మొదట రాజవంశీయుల కోసం ప్రత్యేకంగా తయారు చేసేవారు.కాలక్రమేణా అవి సాధారణ ప్రజల్లోనూ ప్రాచుర్యం పొందాయి. ఇవి పూర్తిగా సహజ తోలుతో, రసాయనాలు లేకుండా, కూరగాయలతో ట్యాన్ చేయబడతాయి. మొత్తం తయారీ ప్రక్రియ పూర్తిగా చేతితోనే సాగుతుంది. ఒక్కో జతను తయారు చేయడానికి గంటల కొద్దీ శ్రమ పడుతుంది. ఇదే వాటి విలక్షణత, ప్రత్యేకత. కానీ వీటిని తయారు చేసే కళాకారుల ఆర్థిక పరిస్థితి మాత్రం అంత గౌరవంగా ఉండడం లేదు. ఒక కళాకారుడు రోజుకు 9 గంటల శ్రమతో తయారుచేసే చెప్పుల కోసం అతడికి లభించే లాభం రూ. 80, రూ. 100 మాత్రమే. జిఐ ట్యాగ్ ఉన్నప్పటికీ, అంతర్జాతీయంగా ఈ ట్యాగ్‌ను అమలు చేయడం చాలా కష్టమని నిపుణులు చెబుతున్నారు. లగ్జరీ బ్రాండ్లు ఇది కొల్హాపురి అని పెట్టలేదు కదా అంటూ తప్పించుకుంటాయి. ఇలా చట్టపరమైన రక్షణా ఉండకపోవడం వల్ల చిన్న కళాకారులు న్యాయం కోరే హక్కు కోల్పోతున్నారు. అయితే ఈ వివాదం ఒక మేల్కొలుపు ఒక అలారంగా మారినట్టు కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా కొల్హాపురి చెప్పులపై ఆసక్తి పెరిగింది. కొన్ని భారతీయ ఈ-కామర్స్ వెబ్‌సైట్లు అమ్మకాలు రెట్టింపయ్యాయని చెబుతున్నాయి. ఇది కొంతకాలం వరకే అయినా సరే, ఈ సంప్రదాయ కళకు కొత్త ఊపిరిగా మారింది. ఇప్పుడు మనం ముందడుగు వేయాల్సిన దిశ ఇదే. ఈ కళాకారులకు నిజమైన గుర్తింపు, న్యాయమైన లాభం రావాలి. జిఐ అమలు వ్యవస్థను అంతర్జాతీయంగా బలంగా రూపొందించాలి. బ్రాండ్లు భారత సంప్రదాయ కళల నుండి ప్రేరణ పొందినప్పుడు, స్పష్టంగా గుర్తింపు ఇవ్వాలి, అనుమతి తీసుకోవాలి. ప్రభుత్వం కూడా కళాకారులకు డిజిటల్ మార్కెటింగ్, ఆర్థిక మద్దతు, ఆధునిక పద్ధతులపై శిక్షణ కల్పించాలి. 'ఒక జిల్లా ఒక ఉత్పత్తి' పథకం ద్వారా ఈ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం కల్పించాలి. ఒక సామెత చెప్పినట్టు సింహం రాయడం నేర్చుకునే వరకు అన్ని కథలు వేటగాడినవే. కొల్హాపురి చెప్పులను తయారుచేసే అసలు సింహాలు 'మన గ్రామీణ కళాకారులు'. ఇప్పుడు తమ కథ తాము రాసుకునే సమయం ఆసన్నమైంది. వారి ప్రతిభకు, వారసత్వానికి కృషికి యథార్థమైన గౌరవం ఇప్పటివచ్చే సమయం వచ్చింది.

# షార్ట్ సర్క్యూట్‌తో దివ్యాంగ బాలిక సజీవ దహనం

మక్తల్ : షార్ట్ సర్క్యూట్‌తో దివ్యాంగ బాలిక మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం మక్తల్ పట్టణంలోని నందిని నగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన సమాచారం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈసరి బాలకృష్ణ సుజాత దంపతుల కూతురు భానుప్రియ (12) చిన్నప్పటి నుంచి అంగవైకల్యం తో జన్మించడంతో బాలిక ఎక్కడ కదలలేని పరిస్థితిలో ఉండేదని తెలిపారు. ఆదివారం ఇంట్లో బాలిక ఒకటే ఉన్న సమయంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూటయి ఇంట్లో మంటలు వ్యాపించడం వల్ల ఏం జరుగుతుందో తెలియక మంటల్లో కాలి సజీవ దహనమైందని తెలిపారు. సమయానికి ఇంట్లో ఎవరు లేకపోవడంతో బాలిక మృతి చెందడం పలువురిని కదలింపచేసింది. స్థానికులు మంటలను ఆర్పేందుకు స్థానిక ఫైర్ స్టేషన్ కి సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పినప్పటికీ బాలిక ప్రాణాలతో మిగలలేదని తెలిపారు. తమ కూతురు మంటల్లో కాలి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపించారు.

# చైనాపై ఆధారపడటమేనా?



కీలకమైన ఖనిజాల సరఫరా గొలుసులో చైనా ప్రపంచం మొత్తంమీద ఆధిపత్యం వహిస్తోందన్న సంగతి అందరికీ తెలిసిందే. అరుదైన ఖనిజాలలో దాదాపు 78 శాతం కేథోడ్లను, 85 శాతం ఏనోడ్లను, 70 శాతం బ్యాటరీ సెల్స్‌ను, 95 శాతం పెర్మనెంట్ మాగ్నెట్లను చైనా తయారు చేస్తోంది. చైనాలో 60 శాతం అరుదైన ఖనిజాలు ఉన్నాయి. అత్యంత శక్తివంతమైన భూఅయస్కాంత తయారీకి సంబంధించిన సాంకేతికతపై ప్రాపర్టీ హక్కులు చైనా తన సంరక్షణలో ఉంచుకుంది. అరుదైన ఖనిజాల ప్రాముఖ్యతను ఏనాడో చైనా గుర్తించింది. 1990 ప్రారంభంలో అమెరికా తన కీలకమైన ఖనిజాలను ప్రాసెస్ చేయడంపై దృష్టి పెట్టకుండా చైనాకు ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇదే చైనాకు ఖనిజాలపై గుత్తాధిపత్యం సాధించడానికి అవకాశం కల్పించింది. ప్రాసెసింగ్ విషయానికి వస్తే ప్రపంచం మొత్తం మీద నికెల్‌లో 35 శాతం చైనా ప్రాసెస్ చేస్తోంది. 50 నుంచి 70 శాతం లిథియమ్, కోబాల్ట్, 90 శాతం అరుదైన ఖనిజాలను ప్రాసెస్ (%ఆతీఱ్‌ఱషaశ్రీ ఎఱఅవతీaశ్రీం%) చేస్తోంది. గెలియమ్, జెర్మేనియమ్ తదితర అరుదైన ఖనిజాల ఎగుమతులు, సరఫరాలపై చైనా గత ఏడాది కాలంగా ఆంక్షలు విధిస్తోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆంక్షలను చైనా ఇటీవల మరింత కఠినతరం చేసింది. ఆధునిక యుగ పరిశ్రమలకు ఎంతో అవసరమైన ఈ అరుదైన ఖనిజాల తవ్వకం, శుద్ధి చేయడంపై చైనా తన గుత్తాధిపత్యాన్ని భౌగోళిక, రాజకీయ బేరసారాల పాచికగా ఉపయోగిస్తోంది. అమెరికా తన ప్రధాన శత్రువే అయినప్పటికీ, ఈ ఖనిజ మూలకాల ఎగుమతి, సరఫరాను మరింత కట్టుదిట్టం చేయడంతో భారత్‌తోపాటు మిగతా దేశాలు అనుకోని కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తోంది. చైనా తన సరఫరాను ఆయుధీకరణగా మారుస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోడీ చైనాను ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే ఈ అపురూప ఖనిజాల తవ్వకం, ప్రాసెస్ వంటి విధానాలను ప్రోత్సహించే విషయంలో ఎదురవుతున్న సవాళ్లకు భారత్ తనకు తానే చాలా ఆలస్యంగా మేల్కొంది. కానీ ఇది అంత సులువైన విషయం కాదు. ఈ విషయంలో పురోగతి చాలా మందగమనంలా సాగుతోంది. అందువల్ల మిగతా దేశాల మాదిరిగానే భారత్ కూడా సమీప కాలంలో చైనాపైనే ఆధారపడక తప్పదు. అరుదైన భూ మూలకాలు అంటే వాటి లభ్యత బట్టి కాదు. వాటిని వెలికితీసి ఉపయోగానికి అనువుగా శుద్ధి చేయడమే క్లిష్టతరమైన ప్రక్రియ. ఇది ఎంతో వ్యయంతో కూడుకున్నదే కాక, అత్యధిక కాలుష్యానికి దారితీసే ప్రక్రియ. క్లీన్ ఎనర్జీ, ఎలెక్ట్రానిక్స్, డిఫెన్స్, ట్రాన్స్‌పోర్టేషన్, టెలికమ్యూనికేషన్స్, ఎరువులు, ఫార్మాక్యూటికల్స్, విద్యుత్ వాహనాలకు, కీలకమైన ముడి వనరులుగా వీటి ప్రాధాన్యం పెరుగుతోంది. మిలిటరీ సామగ్రి, ఆయుధాల్లోనూ కొన్ని అరుదైన ఖనిజాల అవసరం ఉంటోంది. వీటన్నిటికన్నా మరో కారణం ఏమంటే అమెరికాను వాటినుంచి దూరం చేయాలని చైనా అనుకుంటోంది. భారత్ విషయానికి వస్తే విద్యుత్ వాహనాలను, ఎలక్ట్రానిక్స్‌ను భారీ స్థాయిలో తయారు చేయాలనే అత్యంత ప్రతిష్ఠాత్మక విధానానికి అరుదైన భూ అయస్కాంతాలు ఎంతోఅవసరం. టారిఫ్‌లను అత్యధికంగా విధించడం కన్నా చైనా నుంచి ఈ అరుదైన ఖనిజ మూలకాలు సరఫరా అయ్యేలా ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇటీవల తన అభిప్రాయాన్ని వెల్లడించారు. చైనా నుంచి ఈ ఖనిజ మూలకాల సరఫరా కొనసాగేలా వాణిజ్యపరంగా, దౌత్యపరంగా ప్రయత్నాలు చేస్తామని సూచించినప్పటికీ చైనాతో ప్రత్యక్షంగా చర్చలు సాగించడానికి భారత్ దూరం గా ఉంటోంది. ఈ విషయంలో చైనా గుత్తాధిపత్యాన్ని ఛేదించడానికి, అరుదైన ఖనిజ మూలకాల ఉత్పత్తిలో ప్రపంచ మార్కెట్‌లో చైనా భాగస్వామ్యం క్షీణించేలా చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు సాగుతున్నప్పటికీ వచ్చే దశాబ్దంలో ఈ ప్రభావం అంతగా ఉండదని అంతర్జాతీయ ఇంధన సంస్థ అంచనావేస్తోంది. అంటే దీని అర్థం పొరుగు విరోధి దేశమైన చైనా దయాదాక్షిణ్యాలపై భారత్ కొంతకాలం ఆధారపడక తప్పదని చెప్పవచ్చు. దీన్ని సవాలుగా తీసుకొని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈ కీలకమైన ఖనిజ మూలకాల తవ్వకాలను విస్తరింప చేసింది. భారత్ 30 ఖనిజాలను ఎంతో కీలకమైనవిగా గుర్తించింది. అమెరికా 50 ఖనిజాలు, జపాన్ 31 ఖనిజాలు, బ్రిటన్ 18 ఖనిజాలను కీలకమైనవిగా గుర్తించాయి. 2023లో కీలకమైన ఖనిజ వేలాన్ని భారత్ ప్రారంభించింది. 20 బ్లాక్‌ల్లో ఈ వేలం నిర్వహించింది. జమ్మూకశ్మీర్ రియాసి జిల్లాలో 5.9 మిలియన్ టన్నుల లిథియమ్ నిల్వలను కనుక్కొని ఆ నిల్వలను వేలం వేసింది. మరో 500 బ్లాక్‌ల ఖనిజాలను వేలం వేయాలన్న లక్షం పెట్టుకున్నారు. ఈ మైనింగ్ బ్లాక్‌ల వేలం గత మార్చిలో ఐదోసారి పిలిచినా పరిమిత భౌగోళిక డేటా, నిలకడలేని పాలనా విధానాల వల్ల ఎవరూ అంతగా ఆసక్తి చూపించడం లేదు. సెమీకండక్టర్ల ఉత్పత్తిలో ప్రపంచస్థాయి దేశంగా స్థానం పొందాలని భారత్ ఆకాంక్షిస్తోంది. ఈ మేరకు గత ఏడాది అమెరికాతో వాణిజ్యపరమైన చర్చల్లో కీలకమైన ఖనిజాల విషయంలో ఒప్పందం కుదిరింది. ఖనిజాలను వెలికితీయడం, వేరుచేయడం, ప్రాసెస్ చేయడం, దానికి సంబంధించిన సాంకేతికత పంచుకోవడం, తదితర అంశాలు ఈ ఒప్పందంలో చోటుచేసుకున్నాయి. అరుదైన ఖనిజాల తవ్వకం లో భారత్ స్వయం సామర్థం సాధిస్తుందా లేక ఆధారపడడం కొనసాగిస్తుందా అన్నది భవిష్యత్‌లో తేలవలసిన అంశాలు. 2030 నాటికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన హరిత పరివర్తన లక్షాలు సాధించాలన్న పట్టుదల ఉంటే ఈ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం పరిష్కరించవలసి ఉంది. ఈ విషయంలో విధానాలతో స్వల్పంగా మార్పులు చేసుకునే సమయం ముగిసింది.


# ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాలిందే..!

యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కీ అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కీ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.









# ఎనిమిదిగంటల వర్క్‌షిఫ్ట్‌పై చర్చలు..

**సెల్ఫ్ కేర్‌కు అర్థం చెప్పిన దీపికా పదుకొణే..!**

బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకోణె ఇటీవల వార్తల్లో నిలుస్తూ వస్తున్నది. సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' మూవీని వదులుకున్న విషయం తెలిసిందే. దీపికా పదుకోణె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుందన్న వార్తలు సినిమా ఇండస్ట్రీలో కలకలం సృష్టించింది. పని వేళలు, భారీగా రెమ్యునరేషన్ డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఆ మూవీ సినిమా స్టోరీని బయటపెట్టారంటూ దీపికాపై డైరెక్టర్ సందీప్ వంగా తీవ్రస్థాయిలో స్పందించిన విషయం తెలిసిందే. ఈ మూవీ నుంచి దీపికా వైదొలగిసిన తర్వాత యానిమల్ బ్యూటీ తృప్తి డిమ్రిని హీరోయిన్‌గా తీసుకున్నారు. అయితే, దీపికాకు పలువురు హీరో, హీరోయిన్లు మద్దతు తెలిపారు. ప్రస్తుతం ఇంకా ఇండస్ట్రీలో ఎనిమిది గంటల పని సమయంపై చర్చ సాగుతూనే ఉన్నది. ఈ క్రమంలోనే దీపికా పదుకొణే చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీపికా సోషల్ మీడియాలో పెద్దగా యాక్టివ్‌గా ఉండరు. ఇటీవల తన భర్త, నటుడు రణవీర్ సింగ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు సైతం చెప్పలేదు. రణవీర్ కొత్త సినిమా 'ధురంధర్' ఫస్ట్ లుక్‌పై సైతం స్పందించలేదు. అయితే, శనివారం ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ పోస్టు షేర్ చేసింది. దీపికా తన సెల్ఫీని షేర్ చేసింది. అందులో ఫేస్ మాస్క్ ధరించి కనిపించింది. ఆ ఫొటోకు క్యాప్షన్ ఇస్తూ 'నా కోసం సెల్ఫ్ కేర్ అంటే ప్రతిరోజూ చిన్న చిన్న అలవాట్లను పాటించడం. ఇవి నన్ను సంతోషంగా ఉంచతాయి. ఇప్పుడు సెల్ఫ్ కేర్ మంత్ జరుపుకుంటున్నాం. మీరు కూడా మీ కోసం కాస్త సమయం కేటాయించాలని అనుకుంటున్నారా?' అంటూ పోస్ట్ పెట్టింది. దీపికా సినిమాల విషయానికి వస్తే ప్రభాస్ 'స్పిరిట్' మూవీ నుంచి తప్పుకున్నారు. అట్లీ దర్శకత్వంలో తెరకెక్కనున్న మూవీలో నటించనున్నది. ఈ సినిమాలో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు టైటిల్‌ను ఇంకా ఖరారు చేయలేదు.

# ఆడితే వెరీగుడ్.. ఆడకపోతే బ్యాడ్‌లక్!

అందం, మానసిక పరిపూర్ణత అలంకారాలుగా చేసుకున్న నటి రష్మిక మందన్నా. బాలీవుడ్‌లో ఆమె నటించిన, యానిమల్, చావా చిత్రాలు భారీ విజయాలను నమోదు చేయగా, సల్మాన్‌ఖాన్‌తో ఆమె నటించిన 'సికిందర్' సినిమా మాత్రం చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఈ విషయంపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె స్పందించింది. 'జీవితంలో ఏదీ శాశ్వతం కాదు. ఈ రోజు ఉన్నట్టు రేపు ఉండదు. అదే జీవితం. మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా కుటుంబ సభ్యుల నుంచి, స్నేహితుల నుంచి మద్దతు లభిస్తున్నదీ అంటే.. ఇక మనకు మించిన అదృష్టవంతులు వేరొకరు లేరని అర్థం. నేను చేసే ఏ సినిమా విషయంలోనూ ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకోను. అది బాగా ఆడితే వెరీగుడ్. ఆడపోతే బ్యాడ్‌లక్..అంతే.' అని చెప్పుకొచ్చింది రష్మిక. ఇంకా చెబుతూ 'జీవితంలో కఠినమైన పాఠాలుండవ్. అన్నీ విలువైన పాఠాలే ఉంటాయి. మనం వాటిని తీసుకునే విధానంలోనే తేడా ఉంటుంది. ఈ సందర్భంగా అందరికీ నేనిచ్చే సలహా ఒక్కటే. ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి పెట్టండి. అప్పుడు మీ కుటుంబాలు కూడా బావుంటాయి.' అని పేర్కొన్నది రష్మిక మందన్నా.



# ఒక్క ఏడాదిలో భాగ్యశ్రీ బోర్సే మూడు సినిమాలు

మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది. రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.






# సెన్సార్ పూర్తి చేసుకున్న 'మై బేబీ' జూలై 18న గ్రాండ్ రిలీజ్

ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన 'డి.ఎన్.ఎ' చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని 'మై బేబి' పేరుతో ఈనెల జూలై 18న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. గతంలో 'ప్రేమిస్తే', 'జర్నీ', 'షాపింగ్ మాల్', 'పిజ్జా' వంటి 15 విజయవంతమైన చిత్రాలను నిర్మాతగా అందించిన సురేష్ కొండేటి, డిస్ట్రిబ్యూటర్‌గా 85కు పైగా సినిమాలను విడుదల చేశారు. 'మై బేబి' ఆయన నిర్మాణంలో వస్తున్న 16వ చిత్రం. ఈ సినిమా కూడా భారీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అథర్వ మురళి మరియు నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రానికి నెల్సన్ వెంకటేసన్ దర్శకత్వం వహించారు. 2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన ఒక దుర్ఘటన ఆధారంగా ఈ కథ రూపొందిందని చిత్ర బృందం తెలిపింది. గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో కూడిన భావోద్వేగభరితమైన కథాంశం ఈ సినిమా ప్రత్యేకత అని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని ఎస్.కె. పిక్చర్స్ ద్వారా విడుదల చేయనున్నారు. సాయి చరణ్ తేజ పుల్లా, దుప్పటి గట్టు సారిక రెడ్డి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వ్యవహరించారు.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయిన నటి అనసూయ

ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్ ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయింది. 'ట్రఫుల్ ఇండియా' అనే ఆన్‌లైన్ క్లాతింగ్ వెబ్‌సైట్ ద్వారా కొన్ని దుస్తులను ఆర్డర్ చేసింది ఈ అమ్మడు. వీటికి ముందుగానే డబ్బులు చెల్లించింది. అయితే ఆర్డర్ పెట్టి నెల రోజులు గడుస్తున్నా ఇంకా డెలివరీ అవ్వకపోవడంతో పాటు రీఫండ్ కూడా రాకపోవడం పట్ల అనసూయ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది దోపిడీతో సమానం అని పేర్కొన్న అనసూయ.. ఇలాంటి ఆన్‌లైన్ సంస్థలను నమ్మవద్దని, వస్తువులను కొనుగోలు చేయవద్దని ప్రజలను హెచ్చరించింది. తనలా ఎవరూ మోసపోకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ విషయాన్ని పంచుకున్నట్లు ఆమె తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com